VISALAANDHRA Phone No. 75301 ఉదయం *** Regd. No. H/VJ 47

విశాలాంధ్ర

704893

సంపుటి 26 సంచిక 191 | విజయవాడ 6—11—76 శనివారం | 4 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లుద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పంపబడును

దారి మళ్ళించబడిన పోలెండ్ విమానం

వియన్నాలో మళ్ళించిన వ్యక్తి లొంగుబాటు

వియన్నా, నవంబర్ 5

కోపెన్‌హెగెన్ నుండి వార్సెకెళ్తుండగా మార్గమధ్యంలో దారిమళ్ళించబడిన పోలిష్ ఎయిర్‌లైన్స్ విమానం నిన్నసాయంత్రం (భారత కాలమానంప్రకారం) 6.10 గంటలకు వియన్నాలోని విమానాశ్రయంలో దిగింది. విమానాశ్రయం అధికారులు వ్యక్తిని అరెస్టు చేశారు.

కోస్తాంధ్ర ప్రాంతంలో తుపాన్ బీభత్సం

విజయవాడలో పారజీవితానికంతరాయం: రైలు, రోడ్ రవాణా విచ్ఛిన్నం: విశాఖలో భారీవర్షం టెలిఫోన్ సంబంధాలు తెగతెంపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 5

వర్షించండి గాలులు, భారీవర్షాల కారణంగా అంధ్రా కోస్తా తీరంలో రైలు, రోడ్డు రవాణా, టెలిఫోన్ సంబంధాలు, విద్యుత్ సరఫరాలు గత రాత్రి నుండి నేటి ఉదయం పదిగంటలవరకు స్తంభించిపోయాయి.

విజయవాడలో నిన్న సాయంత్రం జల్లులతో ప్రారంభమై రాత్రి పదిగంటలకు ఉధృతరూపందాల్చింది. రాత్రి 11 గంటల నుండిప్రళయగాలులు వీయటం ప్రారంభమయింది. తెల్లవారుఝాము వరకు వీచిన యీ గాలులతో వాతావరణంభీభత్స రూపం దాల్చింది. ఉదయం 7 గంటల వరకు భారీ వర్షం కురిసింది.

97 మిల్లీమీటర్ల వర్షం

పట్టణంలో గత రాత్రి 97 మిల్లీమీటర్ల వర్షంకురిసింది. కొన్ని పల్లపు ప్రాంతాలు జలమయ మయ్యాయి. అందర్ బ్రిడ్జి వద్ద నీరు వాగులా తయారయింది.

నేలకూలిన వ్రమానులు

గతరాత్రి ఏసుగాలులకు పెద్ద పెద్ద మానులు నేల కూలాయి. బందరురోడ్డులో పటమటలంకరోడ్డువద్ద, విపిన్ అజంతా స్కూలువద్ద, కంట్రోలురూమువద్ద, మారుతి నగర్‌వద్ద పెద్దపెద్ద చెట్లు నేలకూలాయి. వర్షాదానగా రెండవటవున్‌లో యిళ్ళలో పెద్ద పెద్ద చెట్లు, అరటిచెట్లు పడిపోయాయి.

ఆర్. టి. సి. బస్సు డిపోలో ఒక షెడ్‌లో కొంతభాగం కూలి పోలుంది. గొల్లపూడివద్ద ఒక ప్రైవేట్ ప్యాక్టరీకైగల టిన్ షీట్లు గాలికి విసిరివేయబడ్డాయి.

యువకుని దుర్మరణం

పామర్రు సబ్‌స్టేషనులో గతరాత్రి 20 సంవత్సరాల యువకుడు మరణం పాలయ్యాడు. రాత్రి గం.9.30 ప్రాంతంలో వీధిలో పడివున్న విద్యుద్రీగ ఆటు గా వెళ్తున్న అతనికి తగలటంతో మరణించాడు.

కూలిన పాకలు

పట్టణంలో పేదప్రజానీకం నివసించే ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో పాకలు కూలిపోయాయి. కొన్ని యిళ్ళకప్పులు ఎగిరిపోయాయి. పెక్కు యిళ్ళ వ్రాహరీగోడలు పడిపోయాయి.

ఎక్కడహెచ్చిన హూలిన చెట్లు, ఎక్కడ చెట్లు, ఎక్కడ పైప్‌లైన్ బోర్డులు, విద్యుత్, టెలిఫోన్ స్తంభాలు నుండి వ్రేలాడుతున్న తీగలతో పట్టణంలో నేటి ఉదయం తుపాన్ తర్వాత వర్షాంతో వాతావరణం కన్పించింది.

స్తంభించిన బస, రైలు రాక పోకలు

గత రాత్రి గం. 10.30 నుండి నేటి ఉదయం 8 గంటల వరకు ఆర్. టి. సి. బస్సుల రాక పోకలు పెక్కుచోట్లపై పెద్ద చెట్లు పడిపోయి స్తంభించిపోయాయి. గత రాత్రి విజయవాడ నుండి హైద్రాబాద్‌కు బయలుదేరిన ఆర్. టి. సి. బస్సులు ఇబ్రాహీంపట్నం ప్రాంతంనుండి వెనక్కు తిరిగి వచ్చాయి. హైద్రాబాద్‌నుండివచ్చిన బస్సులు ఇబ్రాహీంపట్నం ప్రాంతంలో ఆగిపోయాయి. శ్రీకాకుళం, అమలాపురం, మచిలీపట్నం తదితర ఎక్స్‌ప్రెస్‌లు నేటి ఉదయం 8 గంటల తర్వాత విజయవాడ బస్‌స్టాండ్‌కు చేరుకున్నాయి. ప్రయాణీకులు బస్సులలో రోడ్లపైనే ఉదయం వరకు వుండిపోయారు.

మచిలీపట్నం, గుడివాడ బస్సుల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం 11 గంటల వరకు బస్సులు నడపటానికి వీలులేకపోయింది.

విజయవాడ-నర్సాపురం, విజయవాడ-మచిలీపట్నం రైళ్ళను నిలిపివేశారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళను విజయవాడ-ఏలూరు లైన్ గుండా మళ్ళించారు. గతరాత్రి విజయవాడ చేరే రైళ్ళు సిగ్నల్స్ లేక, పట్టంలో సరిగా కన్పించక చాలాసేపు నియంత్రణలో ఆగిపోవలసి వచ్చింది.

విద్యుత్ సరఫరా

గత రాత్రి 10.30 గంటలనుండి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. నేటి మధ్యాహ్నం రెండు గంటలవరకు వునుద్ధరించ బడిలేదు. హైటెన్షన్ తీగలపై సహా పెక్కు తీగలను నిరిచేస్తున్నారు.

టెలిఫోన్స్

పట్టణంలో దాదాపు రెండు వందల టెలిఫోన్స్ పనిచేయటంలేదు. కొన్నిచోట్ల టెలిఫోన్ స్తంభాలు కూలిపోయాయి. మైక్రోవేవ్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదు.

విద్యాసంస్థల మూసివేత

పట్టణంలో నేడు పెక్కు విద్యాసంస్థలను మూసివేశారు. కొన్ని పాఠశాలలు తెరచి పోయాయి.

విశాఖలో కుంభవృష్టి, విద్యుత్, టెలిఫోన్ సౌకర్యాలకు అంతరాయం

విశాఖపట్నం, నవంబరు 5

బంగాళాఖాతంలో ఏర్పడినవాయుగుండం పరిణతంగా విశాఖపట్నంలో మొన్న రాత్రి, నిన్న భారీవర్షాలు కురిశాయి. వివర్తితమైన వేగంతో గాలులువీచాయి. పరిణతంగా పట్టణంలో విద్యుత్ సరఫరాకు కొంత అంతరాయం ఏర్పడింది. టెలిఫోన్‌లు పనిచేయలేదు. పట్టణంలోని పల్లపు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. పరిణతంగా ఆ ప్రాంతాలలో గుడిసెలలో నివసించేవారు ఖాళీచేసి వెళ్ళిపోవలసి వచ్చింది.

విశాఖపట్నంలో 6 సెంటీమీటర్లు, విశాఖ విమానాశ్రయం, కళింగపట్నం, పెద్దాపురం లలోఒక్కొక్కచోట 3 సెంటీమీటర్లచొప్పున అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో ఒక్కొక్కచోట సెంటీమీటరు ప్రకారం వర్షం పడినట్లు రికార్డు అయింది.

ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైన తరువాత విశాఖలో ఇంత భారీ వర్షాలు కురవడం ఇదే ప్రథమం.

అఖిలభారత ఓరియంటల్ మహాసభ

ధార్వార్, నవంబర్ 5

నవంబరు 10 నుండి ధార్వార్‌లో

నవంబర్ 10 నుండి యిక్కడి కర్నాటక యూనివర్సిటీలో మూడు రోజులపాటు జరిగే 28 వ అఖిల భారత ఓరియంటల్ మహాసభకు దేశం మొత్తంనుండి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరు కాగలరని ఆశిస్తున్నారు.

తెంబేళ్ళ కొకసారి జరిగే ఈ మహాసభ కర్నాటకలో జరగడం యిదే ప్రథమమని ఆహ్వానసంఘ అధ్యక్షులు, కర్నాటక యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ శ్రీ ఆర్. సి. హిర్‌మత్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

రు. 60 కోట్లతో జూరాల ఇరిగేషన్ ప్రాజెక్టు

కేంద్ర అనుమతి కోరనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

గద్వాల్ (మహబూబ్‌నగర్), నవంబరు 5

రు. 60 కోట్ల వ్యయమయ్యే జూరాల ఇరిగేషన్ ప్రాజెక్టును ఆరవ ప్రణాళికలో చేపట్టడం జరగవచ్చును ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న యిక్కడచెప్పారు.

రెండు మూడు నెలలలో ఈ ప్రాజెక్టు వివరాలను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపడం జరుగుతుందని ఆయన విల్లడించారు.

ఇక్కడకు 8 కిలోమీటర్ల దూరంలోగల కొత్తపల్లిగ్రామంలో రు. 2 కోట్ల ఖర్చుతో వెంగళరావు లిఫ్టు ఇరిగేషన్ పథకానికి శంకుస్థాపనచేస్తూ సదికి రెండు పైపులా 1.14 లక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యాలు కల్పించేందుకు జూరాల నీటి పారుదల పథకానికి కృష్ణానది జలాల ట్రిబ్యునల్ 18 శతకోటి ఘనపుటడుగుల నీటిని కేటాయించిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

రెండు సంవత్సరాల లోగా నీటి పారుదల సౌకర్యాలు కల్పించే మీడియం, మైనర్ ఇరిగేషన్ పథకాలు చేపట్ట వచ్చని కేంద్రం తెలిపినట్లు ఆయన చెప్పారు. మేజర్ ప్రాజెక్టులనిర్మాణానికై చేపట్టవుండకుండా కొత్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములోసహా అయిదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం వర్షాభావం వల్ల రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడింది. సాధ్యమైనచోట్లలో మీడియం, మైనర్ ఇరిగేషన్ పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టి శాశ్వత కరువు నివారణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. మనకు తగినన్ని ఆహారధాన్యాల సల్వలున్నాయి. నీటి పారుదల పథకాలు చేపడుతున్నాం. అందువల్ల వర్షాభావ పరిస్థితుల గురించి ఆందోళన చెందవలసిన పని లేదు అని ముఖ్యమంత్రి చెప్పారు.

మహబూబ్‌నగర్ వంటి వెనుకబడిన జిల్లాలలో కరువు సహాయక చర్యలకై అనుసూత్రాల పథకం, తరచు కరువుకుగురయ్యే ప్రాంతాల కార్యక్రమం, ఇతర పథకాల క్రింద లభ్యమయ్యే నిధులను సక్రమంగా వినియోగించి దుర్భిక్ష పరిస్థితి నెదుర్కోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రాజోలిబండ ఎత్తకం క్రింద పున్న ఆయకట్టుకు ముందటి పంటకు నీటిని సరఫరా చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్రా ఇరిగేషన్ బోర్డును కోరిందని శ్రీ వెంగళరావు చెప్పారు.

రాష్ట్ర మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రకటించిన మిగిలిపోయి. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడమేగాక, కొత్త నీటిపారుదల పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంనని, నిధుల కొరత సమస్యేలేదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారని చెప్పారు.

17 మిగిలిపోయిన మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులలో యివ్వటికే 14 ప్రాజెక్టులు పూర్తయ్యాయని, మిగిలిన మూడు ప్రాజెక్టులు 1977 జూన్‌నాటికి పూర్తవుతాయని ఆయన చెప్పారు.

అంతకుముందు మీడియం ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ శ్రీ జె. రాజారావు ప్రసంగిస్తూ వెంగళరావు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వివరాలను తెలిపారు. ఈ పథకం 1978 జూన్ నాటికి పూర్తవుతుంది. ఇందులో గద్వాల్, తాలూకాలోని కొత్తపల్లి, గద్వాల్, వెంకంపేట్, ముల్కాపల్లి, పెరిలి, జమ్మిడి, బస్సిరెడువు, పుదూర్, బసవపూర్ గ్రామాలు అలంపూర్ తాలూకాలోని తిమ్మాపురంగ్రామం లోని 10 వేల ఎకరాలకు ఈ పథకంద్వారా నీటి సరఫరా నదుపాయం కల్పుతుంది.

ఈ పథకానికి తరచు కరువు సంభవించే ప్రాంతం అభివృద్ధి కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం రు. 1.37 కోట్ల సహాయం చేస్తుంది.

గమనిక

కోస్తా ప్రాంతంలోనూ, ప్రత్యేకించి విజయవాడ పరిసరాల్లో తుపానువల్ల విద్యుత్ సరఫరా, కమ్యూనికేషన్స్ సంబంధాలకు ఏర్పడిన తీవ్రఅంతరాయం కారణంగా నేడు విశాలాంధ్ర దినపత్రికనాలుగు పేజీలతోనే వెలువడుతున్నది. పాఠకులు, ఏజంట్లు గమనింతురాగలరు.

ఇట్లు,

మేనేజర్

బ్యాంకుల రుణాల మంజూరుపై ఆంక్షలు

రిజర్వు బ్యాంక్ ప్రకటన

బొంబాయి, నవంబరు 5

వర్తక వాణిజ్య బ్యాంకు తన అవసరాలు, కాలావిర్భవ్యత చెల్లింపుల నిమిత్తం రిజర్వు బ్యాంకువద్ద వుంచవలసిన నిల్వల మొత్తాన్ని బదులాతం నుండి ఆరు శాతానికి పెంచాలని రిజర్వుబ్యాంకు నిర్ణయించింది. ద్రవ్య పరమైన, ధరలకుసంబంధించి ఇటీవల ఏర్పడిన ధోరణుల దృష్ట్యా రుణాలు తదితరరూపాలలో మంజూరుచేయబూనికి బ్యాంకుల వద్దగల వనరులను మరింత క్రమబద్ధం చేయటానికి రిజర్వుబ్యాంకు ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ నిర్ణయం నవంబరు 13 నా ప్రారంభం కానున్న వారంనుండి అమలులోకి వస్తుంది.

నగదు, నిల్వల రామానాను పెంచినందున వాణిజ్య బ్యాంకుల కనీస నగదు, లిక్విడిటీ అవసరాలను (బ్యాంకుల అవసరాలు, కాల నిర్ణయ చెల్లింపులకు సంబంధించి) 38 శాతంనుండి 39 శాతానికి పెంచబడతాయి.

వాణిజ్య బ్యాంకులకు వ్రాసిన లేఖలో రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ కె.ఆర్. పురీ ఈ విషయాన్ని తెలియజేశారు. అదనంగా స్థంభింపజేసిన మొత్తాలపై సంవత్సరానికి 3.5 శాతం చొప్పున వడ్డీ చెల్లించబడుతుంది.

ప్రస్తుత లోక్‌సభ గడువు మరో ఏడాదిపొడిగింపు

180_34 ఓట్లతో బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 5

ప్రస్తుత లోక్‌సభ గడువును మరో సంవత్సరంపాటు పొడిగించేందుకు ఉద్దేశించబడిన బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

బిల్లుకు అనుకూలంగా 180 ఓట్లు, వ్యతిరేకంగా 34 ఓట్లు వచ్చాయి.

ప్రజాస్వామ్యం పనిచేయటానికి మౌలిక అంశాలుగాపార్లమెంటరీ వ్యవస్థాస్వామ్యానికి, వయోజన ఓటింగ్ ద్వారా ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ నిబద్ధతను న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే పునరుద్ఘాటించారు.

బిల్లుపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్పుతూ పై విధంగా అన్నారు.

ఎన్నికలకు పూర్తిగా స్వస్తి చెప్పాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి అసుమాత్రంలేదని అన్నారు. పరిస్థితి కుదుటపడినట్లయితే అనుకున్నదానికంటె ముందుగానే ఎన్నికలు జరుగవచ్చునని ఆయన తెలియజేశారు.

పార్లమెంటు అధికత్వ, 44వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో కాంగ్రెసుపార్టీలో విభేదాలున్నట్లు వస్తున్నవని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా చేసిన విమర్శను ఆయన తిరస్కరిస్తూ "రమ పార్టీ క్రమశిక్షణాయుత మయిందని, అదే సమయంలో స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి సభ్యులకు అవకాశం వుందని" శ్రీ గోఖలే అన్నారు.

విభిన్న సమస్యలపై కొంతమంది సభ్యులకు భిన్నాభిప్రాయాలుండవచ్చునని అన్నారు.

అయితే చివరకు మొత్తంగా పార్టీ తీసుకున్నవిధానికికట్టుబడివున్నారని అన్నారు.

రాజ్యాంగ సవరణబిల్లు ఆమోదింపబడటానికి కాంగ్రెస్ సభ్యులు సుముఖంగా లేరన్న విమర్శతో ఆయన ఏకీభవించబోనని చెప్పారు. ఏ దశలోనూ వారు దానిని వ్యతిరేకింపలేదు. తీవ్రమైన మార్పులను తీసుకవచ్చేందుకు మరికొన్ని నిబంధనలను పరిశీలించాలని మాత్రమే వారుకోరారనిఅన్నారు.

బతుకుతో వేసారిన ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య

ఉటకేమండే, నవంబర్ 5

ఇక్కడి ప్రభుత్వ హరిజన బాలికల హాస్టల్ లోని ఇద్దరు - సతీదేవి, ఈశ్వరి ముందుగా అనుకొని ఎలుకల మందుతిని ఆత్మహత్య చేసుకున్నారు.

మరో విద్యార్థిని లీలావతికూడా మందు తిన్నది. కానీ ప్రస్తుతం ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో కోలుకుంటున్నది.

మందు మింగిన ముగ్గురు బాలికలూ అదివారం రాత్రి వాంతులు చేసుకుంటూఉండగా చూసి ఆస్పత్రికి పంపారు. సతీదేవి సోమవారం చనిపోయింది. మర్నాడు ఈశ్వరి ప్రాణాలు వదిలింది.

ఆత్మ హత్యలకు ముందు వారు తల్లి దండ్రులకు లేఖలు రాశారు. బతుకుతో విసిగి వేసారినందున ప్రాణాలు తీసుకుంటున్నామనీ, దీనికి ఇంకెవ్వరూ బాధ్యులు కాదని మాత్రం ఆ లేఖల్లో ఉంది. పోలీసులు తర్వాత్తు సాగిస్తున్నారు.

హైద్రాబాదులో విద్యుత్ సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, నవంబరు 5

హైదరాబాద్‌లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి పెరిస్రింటర్లు పని చేయలేదు. దీనివల్ల వార్తాసౌకర్యాలకు అంతరాయం ఏర్పడింది.

జపాన్ ఉప ప్రధాని రాజీనామా

టోక్యో, నవంబరు 5

జపాన్ ఉప ప్రధాని టాకియోమికీ నేడు రాజీనామాచేసి డిసెంబరు ఎన్నికల్లో అధికారపార్టీలో మెజారిటీ గ్రూపుకు నాయకత్వం వహిస్తానని ప్రకటించారు.

పార్టీకిగాని, ప్రభుత్వానికిగాని ప్రధాని టాకియోమికి నాయకత్వాన్ని అంగీకరించలేనని గనుక అధికారపార్టీకి స్వస్తి చెప్పినట్లు పకూడా ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

పార్టీలో 70 శాతం సభ్యులు తోడ్పాటు తనకున్నదన్నారు. అయితే పోటీ ఎన్నికల కార్యాలయం పెడతారన్న వార్తలను నిరాకరించారు.

పకూడా నాయకత్వాన ఆయన మద్దతుదార్లంతా కలసి వేరుగా "ఐక్యతా మండలి" ఏర్పాటుచేశారు. మితిమనకోనో అనుయాయులు వారు స్వస్తి చెప్పారు.

మికీ పకసోనో అభ్యర్థులకై ఎన్నికల్లో తాము ఎట్టి పరిస్థితుల్లో పనిచేయ బోమని "ఐక్యతా మండలి" ప్రకటించింది.

రెండవ ప్రపంచ యుద్ధకాలం నుండి జపాన్‌ను అప్రతిహతంగా పాలించిన లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ ఎన్నికలకు ముందు నిలువునా రెండుగా చీలిపోవడం ఇదే ప్రథమం.

ఉపప్రధాని పదవికి, ఆర్థికప్రణాళికా విభాగ మంత్రి పదవికి జనరల్ పదవికి ఉప ప్రధాని పకూడాజీనామాను ప్రధానిమికీఆమోదించారు. గతరాత్రి ప్రత్యేకపార్లమెంటరీసమావేశంముగిసినతర్వాత రాజీనామా సమర్పించబడింది. తర్వాత జాతీయ భద్రతా మండలి సమావేశానికి మికీ అధ్యక్షత వహించారు. అనంతరం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు.

మంత్రివర్గ సమావేశానికి హాజరయిన వారిలో మికీని తీవ్రంగా విమర్శించే ఆర్థిక మంత్రి మసాయోషి ఒహిరా ఉన్నారు.

రాజీనామా చేసే ఉద్దేశం తనకు లేదన్నారు.

మద్రాసు, నవంబరు 5

అన్నామలై నగర్‌లో అన్నామలై విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 8 వ తేదీన జరిగే కాన్వొకేషన్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారు.

రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభలో విస్తృత తోడ్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 5

44 వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నిన్న రాజ్యసభలో అసంపూర్తిగా జరిగిన చర్చ సందర్భంగా బిల్లుకు విస్తృత తోడ్పాటు లభించింది. 44 వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజల భావాల వ్యక్తీకరణ అని పలువురు సభ్యులు అన్నారు. భారత దేశ చరిత్రలోఇది కీలకమైనమలుపుఅని సభ్యులు తెలియచేశారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. సి. భగవతి ప్రసంగిస్తూ రాజ్యాంగం శిలాశాసనంపంటిది కాదని అన్నారు. సామాజిక ఆర్థిక పరిస్థితుల మార్పులకు అనుగుణంగారాజ్యాంగాన్ని పవరించవలసిన అవసరం ఏర్పడిందని చెప్పారు. గిల్లంపట్లహన్మన్నవెల్లడిస్తూ పార్లమెంటు,న్యాయవ్యవస్థ,కార్యనిర్వాహకవర్గాల పరిధిని స్పష్టంగా నిర్వచించడం జరిగిందని ఆయన అన్నారు.

కొన్ని పెట్టుబడిదారీ దేశాలతో సహా అనేక దేశాలలో ఆస్తి హక్కు ప్రాథమిక హక్కుగాలేదని సోదాహరణంగాఆయన వివరించారు.

ప్రగతిశీలవర్గాల అమలు గతంలో మనం ఎదుర్కొన్న కొన్ని అవరోధాలను ఈ బిల్లు తొలగించ గలదని కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి. పి. సింగ్ బిల్లువల్ల హక్కాన్ని వెల్లడిస్తూ తెలియజేశారు.

సామాజిక న్యాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చేసిన పట్టాలు న్యాయస్థానాలలో అనేక చిక్కులను ఎదుర్కొన్నాయి. ఈ పరిస్థితి నివారించేందుకు పార్లమెంటు అధికత్వం పుపరుద్ఘాటించేందుకు బిల్లు ఉద్దేశింపబడిందని ఆయన అన్నారు.

కీలకమైన మలుపు

కాంగ్రెస్ సభ్యులు శ్రీహర్షదేవ్‌మాలవ్యా మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో బిల్లు కీలకమైన మలుపుపంటిదని అన్నారు. బిల్లుప్రజల భావాలను వ్యక్తం చేస్తున్నదని చెప్పారు.

నామినేటెడ్ సభ్యులు శ్రీ వి. ఎస్. చెనర్జీ మాట్లాడుతూ బిల్లుకు హృదయపూర్వక తోడ్పాటును ప్రకటించారు. రాజ్యాంగం శిలాశాసనంపంటిదికాదు. అది సజీవమైంది. ప్రజల ఆశలు, ఆశయాలను ప్రతిబింబించేదిగా రాజ్యాంగం వుండాలని ఆయన అన్నారు.

అర్థరహితమైన విమర్శ

రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని బిల్లు దెబ్బతీస్తున్న దన్న విమర్శ అర్థరహితమైనదని అన్నారు.

మౌలిక స్వరూపం అన్న సిద్ధాంతానికి స్వస్తి చెప్పేందుకు బిల్లులోవి 39 వ క్లాజు ఉద్దేశింపబడిందని ఆయన అన్నారు.

మౌలిక స్వరూపం అన్న సిద్ధాంతానికి ఎంత త్వరగా స్వస్తి చెపితే అంత మంచిదని ఆయన అన్నారు. పార్లమెంటుఅధికత్వం కొంత మంది న్యాయమూర్తులకు పదిలి వేయరాదని అన్నారు.

అంతూలే సూచన

"భారత అవసరాలకన్నా ప్రస్తుత రాజ్యాంగసవరణలు చాలాతక్కువగా" వున్నాయని కాంగ్రెసు పక్షం నుండి తొలివక్త శ్రీ ఎ. ఆర్. అంతూలే అన్నారు.

వాస్తవంగా ప్రజలకు ఎక్కువ బాధ్యులుగా న్యాయవ్యవస్థను చేయాలి, ఫ్రాన్స్‌లో మాదిరిగా న్యాయమూర్తులకు క్రమ శిక్షణా సంఘాలి నొక దానిని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

ఈ మండలి న్యాయమూర్తుల పాపుర్త్యాన్ని పరిశీలిస్తుందనీ, కేసులపట్టికలో తమ స్వంత రాజకీయాలను తొప్పించాలో లేదో పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

ఎన్నికలు జరిపించాలనే డిమాండ్‌ను వ్యక్తపరుస్తూ దేశంలో 80 శాతం మేరకుగల పేద ప్రజానీకం ఎన్నికల విషయం పట్టించుకోవడంలేదనీ వారు సామాజిక, ఆర్థిక సమస్యలపట్ల ఆతురతతో వున్నారని అన్నారు.

కొన్ని ప్రతిపక్ష పార్టీలను తీవ్రంగా విమర్శిస్తూ రాష్ట్ర శాసనసభలసాధారణ నిర్వహణను స్తంభింపజేసేందుకు వెనుకాడని వీరు పార్లమెంటును "చాకిరేవు"గా ఉపయోగించుకునేందుకు ప్రయత్నించారనీ, వ్యక్తిగత దూషణలకు పూనుకున్నారనీ, కాంగ్రెసుకు బిల్లును ఆమోదించే అధికారం లేదని చెప్పే హక్కు వారికి లేదని ఆయన అన్నారు.

రాజ్యాంగ సవరణలను గట్టిగా బలపరుస్తూ దేశంలో ప్రాథమిక హక్కులను ఎంతమంది అనుభవిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంచార పుస్తక ప్రదర్శన

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల కార్యక్రమం

9_11_76	పాయకరావుపేట సక్కపల్లి
10_11_76 నుండి 11_11_76	యలమంచిలి దిమిలి తాళ్ళపాలెం మాకవరపాలెం
12_11_76	నర్సీపట్నం కె. డి. పేట కొయ్యూరు
13_11_76 నుండి 14_11_76	చింతపల్లి సీలేరు
15_11_76	అనకాపల్లి
16_11_76	చోడవరం
17_11_76	మాడుగుల
18_11_76	శ్రీహరిపురం మల్కాపురం సింధియా
19_11_76 నుండి 20_11_76	విశాఖపట్టణం సింహాచలం, సీకమ్మధార
21_11_76	పెందుర్తి కొత్తపలస
22_11_76	శృంగవరపుకోట చిట్టివలస
23_11_76	భీమునిపట్నం భోగాపురం
24_11_76 నుండి 25_11_76	విజయనగరం
26_11_76	నెల్లిమర్ల గజపతినగరం
27_11_76	శ్రీకాకుళం
28_11_76	శ్రీ కూర్మం కళింగపట్నం సింగుపురం
29_11_76	నరసన్నపేట కోటబొమ్మాళి
30_11_76	పెక్కలి కాశీబుగ్గ
1_12_76	వజాస హరిపురం
2_12_76	మందస బారువ
3_12_76	సోంపేట
4_12_76	ఇచ్ఛాపురం
6_12_76	ఆముదాలవలస హీరమండలం
7_12_76	కొత్తూరుపేట సీతంపేట
8_12_76	పాలకొండ వీరమజ్జం
9_12_76	పార్వతీపురం
10_12_76	బొబ్బిలి
11_12_76	బలిజిపేట రామభద్రపురం
12_12_76	సాలూరు
13_12_76	పాచిపెంట బాడంగి రాజాం
14_12_76	పొందూరు చిలకపాలెం రణస్థలం
15_12_76	చీపురుపల్లి శ్రీరాంనగర్ గరివిడి

పై ప్రాంతాలలో పార్టీ కార్యదర్శులు, కార్యకర్తలు వ్యాపారసిబ్బందికి తోడ్పడి, పెచ్చు సాహిత్యం విడుదలచేయ గోరుతున్నాం.

పరిశ్రమలశాఖ, కార్పొరేషన్ల మధ్య సమన్వయంలో లోపం

రాష్ట్రస్థాయి పరిశ్రమలశాఖ సదస్సులో ముఖ్యమంత్రి విచారం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబర్ 5

రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు-పరిశ్రమల శాఖకు మధ్య సమన్వయం లోపించిందని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ పరిశ్రమల శాఖ రాష్ట్రస్థాయి ఆఫీసర్ల సదస్సుకు జూబ్లీహాలులో ప్రారంభోత్సవంచేస్తూ అన్నారు.

కార్పొరేషన్లన్నింటినీ పరిశ్రమల శాఖచే సమన్వయ పరచేందుకు వానిని కేంద్రీకృతమైన ఒకే చట్టంలోకి తీసుకరావాలని ఆయన తెలియజేశారు.

జిల్లాస్థాయిలో యిష్టం వచ్చినట్టు కార్పొరేషన్ల ఉద్యోగులు నియమించుకునే వద్దతి సహింపరానిదని ముఖ్యమంత్రి తీవ్రంగా హెచ్చరించారు.

అగవసరంగా నియమించుకున్న ఉద్యోగులను యిప్పటికైనా ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

పరిశ్రమల శాఖలో చాలా కాలంగా ఖాళీగా వున్న ఉద్యోగాలను త్వరలో పూరించనున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అనుగుణమైన ప్రాజెక్టు నివేదికలను, సర్వేలను పరిశ్రమల శాఖ సిద్ధంచేసి వుంచాలని, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంసిద్ధతను ప్రకటించే యువ పారిశ్రామికవేత్తలకు యిది ఎంతో సహాయకారిగా, ప్రోత్సాహకరంగా వుంటుందని ఆయన వివరించారు.

సదస్సుకు పరిశ్రమల శాఖ ప్రతినిధులతో పాటు కార్పొరేషన్ల ప్రతినిధులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

చిన్న, మధ్య పరిశ్రమల మంత్రి శ్రీ వైనారాయణస్వామి సదస్సుకు అధ్యక్షత వహించారు.

స్వయం ఉపాధి కల్పన పథకం క్రింద కేంద్రం యిచ్చే సహాయం పునరుద్ధరించబడినదో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పునరుద్ధరిస్తుందని మంత్రి అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ జయభారతరెడ్డి తొలుత స్వాగతం చెప్పారు.

విశాలాంధ్ర

1976 నవంబరు 6 శనివారం

ఇప్పుడు అతివృష్టి...

రాష్ట్రమంతటా నిన్న మొన్నటిదాకా అనావృష్టి... ఈనాడు కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి... రైతాంగం యిక్కట్లు చెప్పనవసరం లేదు. రెండూ గోరుచుట్టుపై రోకటిపోటుగా పరిణమించాయి. అనావృష్టి ప్రాంతాలలో సహాయక చర్యలు యింకా మమ్మరంగా కొనసాగించకుండానే అతివృష్టి కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవలసిన పరిస్థితులు కలగడం చాలా ఆందోళనకరమైనది.

బంగాళా ఖాతంలో ఏర్పడిన తుపాను ఫలితంగా మొదటి దఫా సంభవించిన భారీ వర్షాల మూలంగా నెల్లూరు జిల్లాలో జలప్రళయం కలిగింది. పంటలతో సహా విపరీతమైన నష్టాలు సంభవించాయి. మొత్తం రెండు మూడు కోట్ల రూపాయల పైగా నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది.

తిరిగి నిన్న కోస్తా ప్రాంతం అంతటా నెల్లూరునుండి విశాఖపట్నం వరకు ఆకాశం చిల్లులు పడినట్లు కుండపోతంగా వర్షం కురిసింది. ముసెన్నన్నడూ లేనంత స్థాయిలో పెనుగాలులు వీచాయి. కోతకు వచ్చిన మొదటి పంటతో సహా అన్ని రకాల మెట్టపంటలకు తీవ్రమైన నష్టం కలిగినట్లు తాజా వార్తలను బట్టి తెలుస్తున్నది. ప్రత్యేకంగా చెరకు పూర్తిగా దెబ్బతిన్నట్లు భావించ బడుతున్నది. వాయుగుండం ప్రభావంతీవ్రంగా వుంటుందని గూడా హెచ్చరికలు చేయబడుతున్నాయి. ఇంకే మాత్రం వర్షం పడినా పొగాకు, పత్తి వంటి వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వున్నది. ఇప్పటికే గోదావరి నదికి గండిపడిన కారణంగా గోదావరి డెల్టా ప్రాంత రైతాంగం నానా యిక్కట్లు పడుతున్నది.

అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం అతివృష్టి, అనావృష్టి ప్రాంతాలలో తక్షణసహాయక కార్యక్రమాలు ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవడం అవసరం. గతసంవత్సరం కూడా అనావృష్టికి గురైన రాయలసీమవంటి ప్రాంతాలకు ముమ్మర ప్రాతిపదికపై సహాయాన్ని అందచేయాలి.

శిస్తు రెమిషన్, పన్ను బకాయీలు, రుణాల వసూలు నిలుపుదలతోపాటు అవసరమైన సహాయక చర్యలు తీసుకొంటున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు. అలాగే ఆహార ధాన్యాల సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకొని తరుగు ప్రాంతాల తక్షణావసరాలను తీర్చాలి. అతివృష్టి, అనావృష్టి అడక తైరలో నలుగుతున్న రాష్ట్ర ప్రజలిని ప్రధానంగా రైతాంగాన్ని కాపాడడానికి అటు కేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్ర ప్రభుత్వం తగు శ్రద్ధతో ముందుకు రావడం అవసరం.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరు

కోస్తాంధ్ర ప్రణాళిక, అభివృద్ధి కమిటీ అసంతృప్తి

హైదరాబాద్, నవంబరు 5

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో అభివృద్ధి కార్యక్రమాల అమలు పట్ల కోస్తాంధ్రజిల్లాల ప్రణాళిక, అభివృద్ధి కమిటీ అసంతృప్తిని వ్యక్తంచేసింది.

గత నెల 27 న ఇక్కడ జరిగిన కమిటీ సమావేశానికి కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి బి. జయప్రద అధ్యక్షత వహించారు. సమావేశానికి కోస్తాజిల్లాల కలెక్టర్లు, అసదికార సభ్యులు హాజరయ్యారు.

రక్షిత మంచినీటిసరఫరా పథకాల అమలు అధ్వాన్నంగా వున్నట్లు కమిటీ అభిప్రాయపడింది. చిన్నతరహా నీటిసరఫరా పథకాలకుగాను మొదటి రెండు సంవత్సరాలలో కేటాయించిన నిధులలో సగంకంటే తక్కువగా వినియోగించబడినట్లు కమిటీ తెలియజేసింది.

షట్పుత్రి పథకం క్రింద కేటాయించిన మొత్తం రు. 863.34 లక్షలకుగాను అక్టోబరువరకు కేవలం రు. 454.28 లక్షలు మాత్రమే వ్యయం చేయబడింది. వ్యయించిన సంవత్సరాలకి కేటాయించిన నిధులను ఇటీవలనే విడుదలచేశారు.

గ్రామీణ విద్యుద్దీకరణకు సంబంధించి నిధులను సంతృప్తికరంగా వినియోగించుకోలేదని కమిటీ తెలియజేసింది.

గుంటూరు పి. జి. కేంద్రానికి గత మూడు సంవత్సరాలలో రు. 60 లక్షలు కేటాయించారు. అయితే ఇందులో రు. 41 లక్షలు మాత్రమే వినియోగంచబడ్డాయి.

షట్పుత్రి పథకం క్రింద వికేంద్ర అభివృద్ధి కార్యక్రమాల అమలుకు వివిధ శాఖల అధికారులు, కలెక్టర్లు, జాగ్రత్తతో పర్యవేక్షించాలని కమిటీ సూచించింది.

సెక్రటేరియట్‌లో ఆలస్యంగా వచ్చే సిబ్బంది 8 శాతం

మద్రాసు, నవంబరు 5

సెక్రటేరియట్ సిబ్బందిలో 8 శాతానికి పైగా 10 నిముషాల కంటే ఎక్కువ ఆలస్యంగా ఆఫీసుకు వస్తున్నట్లు నేడు కనుగొన్నారు.

నేటిఉదయండిప్యూటీ కార్యదర్శిఅండర్, కార్యదర్శి జరిపిన ఆకస్మిక తనిఖీలో ఈ విషయం వెల్లడైంది. కార్యాలయంలో నాలుగువేలమంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో 321 మంది ఆలస్యంగా వచ్చారు. సిబ్బంది చూపూలుగా 10 నిముషాలు ఆలస్యంగావచ్చేందుకు అనుమతిపుంది. 10గంటలకు ఆఫీసుకు రావలసి వుంది.

ఆలస్యంగా వచ్చిన వారి యెడల శిక్షణా చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ అధికారి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలకు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల విస్తరణ

మంత్రి శ్రీ శంకర్ ఘోష్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 5

గ్రామీణ ప్రజలకు సహాయంచేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకుతోడుగా గ్రామీణప్రాంతాలలోని పనివారికి సహాయం చేయడానికి ట్రేడ్‌యూనియన్‌పుద్యమం కృషి చేయాలని కేంద్ర పరిశ్రమలశాఖల స్టేట్ మంత్రి శ్రీ శంకర్ ఘోష్ చెప్పారు.

యజమానులపాక్ష, అర్థికావిర్భవిలో ట్రేడ్‌యూనియన్‌లు అప్పు అంశంపై ఢిల్లీ రోజర్లక్ట్ ఏర్పాటుచేసిన ఒక సెమినార్‌ను ప్రారంభిస్తూ నిర్మాణాత్మక కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ట్రేడ్‌యూనియన్‌లు మరింత సమర్థవంతమైన పాత్రను నిర్వహించడానికి వీలుగా ట్రేడ్ యూనియన్లు తమ సంస్థలను క్రమబద్ధం చేసుకోవాలని కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తృతం చేయాలని ఆయన చెప్పారు.

హుజూరాబాద్‌లో డిగ్రీ కళాశాల

మంత్రి హామీ

హుజూర్‌బాద్ నవంబర్ 5

వరంగల్‌జిల్లా హుజూరాబాద్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు. సబ్ బస్‌డిపో నిర్మాణానికి కృషి చేయగలనని రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి శ్రీ పి. ధర్మారెడ్డి యిక్కడ చెప్పారు.

పర్శుభ్యు జూనియర్ కళాశాల ఆవరణలో కాకతీయ యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎస్. వెంకట్రామయ్యకు జరిగిన సన్మాన సభకు అధ్యక్షత వహిస్తూ సహకార సంఘాలను ఏర్పాటు చేసుకొని కనీసం 5 శాతం సొమ్ము చెలించిన ఉద్యోగులకు గృహాలను నిర్మించటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ఆయన చెప్పారు.

గ్రామాలలో పేద ప్రజలకు ఇళ్ళను కట్టించే పథకాన్ని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

తనకు జరిగిన సన్మానానికి డాక్టర్ వెంకట్రామయ్య కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు, అధ్యాపకులు సమన్వయ కృషి ద్వారా ప్రభుత్వానికి తోడ్పడాలని, తెలంగాణాలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం మంచి కృషి చేస్తుందని చెప్పారు.

శాసన సభ్యులు వి. రాజేశ్వరరావు గ్రామ సర్పంచ్ శ్రీ పి. జగన్నాథనాయుడు ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వెంకట రామాచారి స్వాగతం చెప్పారు.

బి. రా. స., నవంబరు 5

బి రా. స. బాలల అత్యవసర నిధికి (యునిసెఫ్) భారత్ నేడు రు. 109 లక్షల నిధి ప్రకటించింది.

అనావృష్టికిగురైన గుత్తి తాలూకాలో శ్రీ శ్రీకృష్ణ పర్యటన

అనంతపురం, నవంబరు 5

అనంతపురం జిల్లాలో తీవ్ర అనావృష్టి పరిస్థితి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించేందుకు గాను జిల్లాలో మూడు రోజుల పర్యటనకై శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పోసులవల్లి శ్రీకృష్ణ గత నెల 31 న గుత్తి పట్టణానికి వచ్చారు.

గుత్తి నుండి గుంతకల్ వెళ్ళే మార్గంలో పంటల పరిస్థితిని పరిశీలించారు. పేరుసగర, కొర్ర, సజ్జ, పంటలు వర్షాభావానికి ఎవిధంగా దెబ్బతిన్నది తెలుసుకున్నారు.

శ్రీ శ్రీకృష్ణపెంట రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి, జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రంగన్న, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ వెంగపనాయుడు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వీరారెడ్డి వున్నారు.

వీరు పాత కొత్త గ్రామం చేరుకోగానే గ్రామప్రజలు తమ ఇబ్బందులను వివరిస్తూ వినతిపత్రాలను సమర్పించారు.

మార్గమధ్యలోని రాజాపురం, తిమ్మాపురం, అప్పెచెర్ల, కొండేపల్లి గ్రామాలను వారు సందర్శించారు.

ఈ ప్రతినిధివర్గం ఆ రోజు మధ్యాహ్నానికి తిరిగి గుత్తి చేరుకుంది. ఎర్రగుడి, తెర్లొపల్లి, మార్నెపల్లి, గుండేపల్లి, రజిపురం, చురకపల్లి గ్రామాలకు చెందిన రైతు, కూలీలు తమ తమ సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. గుత్తిలో జరిగిన సభకు శ్రీ షావాలి అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ప్రసంగిస్తూ, ప్రజలు పార్టీ విభేదాలను పక్కనపెట్టి కరువు పరిస్థితి అధిగమించేందుకు కృషి సల్పాలని కోరారు.

శ్రీ శ్రీకృష్ణ ప్రసంగిస్తూ అనంతపురంజిల్లాలో పెద్దవత్తున ప్రభుత్వం సహాయ కార్యక్రమాలను చేపట్టేటట్లు చూచేందుకుగాను ప్రజలు ఉద్యమించాలని కోరారు.

ఆ రోజు రాత్రి పెద్దవడుగూరులో బహిరంగసభ జరిగింది. సభకు శ్రీ వీరారెడ్డి అధ్యక్షత వహించారు. సభకు హాజరైన చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు వినతి పత్రాలను సమర్పించారు.

సభలో శ్రీ శ్రీకృష్ణ ప్రసంగిస్తూ దేశ రాజకీయ పరిస్థితిని, 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలు జరిపించుకోవాలసిన అవశ్యకతను వివరించారు.

అనావృష్టివల్ల తీవ్ర ఇబ్బందులు నెదుర్కొంటున్న అనంతపురం జిల్లా ప్రజలకు ప్రభుత్వం సహాయం అందించేలా చూచేందుకు కృషిసల్పగలనని హామీ ఇచ్చారు.

ఉస్మానియా యూనివర్శిటీ అర్ట్స్ పాకల్టీ క్రింద తెలుగులో యం. ఫిల్. డిగ్రీ పరీక్షలు

ఉస్మానియా యూనివర్శిటీ అర్ట్స్ పాకల్టీ క్రింద తెలుగులో యం. ఫిల్. డిగ్రీ పరీక్షలలో శ్రీ ఎ. గోపాలకృష్ణమాచార్యులు, శ్రీ కె. వి. సుందరాచార్యులు ఉత్తీర్ణులైనట్లు యూనివర్శిటీ పరీక్షల కంట్రోలర్ ప్రకటించారు.

మలేరియా నిర్మూలన పథకం అమలుకు కేంద్ర సహాయం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబర్ 5

రాష్ట్రంలో మలేరియా నిర్మూలన కార్యక్రమాన్ని అమలు జరిపేందుకు జాతీయ పథకంలో భాగంగా మలేరియా నిర్మూలన పందులు తల్లడానికి రు. 50 లక్షల పిలువు చేసే క్రిమి సంహారక ఔషధాలు, పరికరాలను సరఫరా చేయడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

ప్రస్తుత సంవత్సరం మొదటి ఎనిమిది నెలలలో రాష్ట్రంలో 98 వేల మలేరియా కేసులను కనుగొన్నారు. గత సంవత్సరంతో పోల్చితే కేసుల సంఖ్య యెక్కువే.

1969 లో మలేరియా నిర్మూలన కు జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం అమలుకు ప్రతి సంవత్సరం రు. 225 లక్షల ఖర్చవుతుంది. ఇందులో రు. 90 లక్షలు కేంద్రం భరిస్తుంది. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులవలన యీ కార్యక్రమం అమలు 70లో కుంటు పడింది.

ఈ కార్యక్రమం క్రింద ప్రతి 15 రోజుల కొకసారి మలేరియా నిర్మూలన పథకం సిబ్బంది ప్రతి యింటికి వెళ్ళి మలేరియా గురించి విచారించి పరీక్ష చేస్తారు.

1970 తర్వాత నిధుల కొరత వల్ల శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి ప్రాంతాలలో మలేరియా కేసుల సంఖ్య పెరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో 130 మంది అధ్యాపకులకు మూడు రోజుల రక్త పరీక్ష విషయంలో శిక్షణ యిచ్చారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో గిరిజన ప్రాంతాలలో కూడా అధ్యాపకులకు మలేరియా నిర్మూలన కార్యక్రమాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు మలేరియాను గుర్తించడానికి అవసరమైన పరికరాలు యిచ్చి నెలకు రు. 25 చెల్లిస్తారు.

ఈ పథకం క్రింద గిరిజన ప్రాంతాలలోను యితర ప్రాంతాలలోను మలేరియా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

వి. డి. ఓ. ల పర్యవేక్షణ క్రింద విశాఖజిల్లాలో 155, శ్రీకాకుళంలో 120, ఖమ్మం జిల్లాలో 122 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల పనివిధానాన్ని పరిశీలించిన అనంతరం ఈ పథకాన్ని యితర ప్రాంతాలకు కూడా విస్తరింప జేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

శ్రీ విశ్వనాథ రచనల ప్రచురణకు నిర్ణయం

హైద్రాబాద్, నవంబర్ 5

గత ఆదివారం ఇక్కడ కళాభవన్‌లో మాజీమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షతన సమావేశమైన విశ్వనాథ సత్యనారాయణ స్మారక కమిటీ సాధ్యమైనంత త్వరలో శ్రీ విశ్వనాథ రచనలను వెలికి తీసి ప్రచురించాలని నిర్ణయించింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ జీవిత చరిత్రను ప్రచురించుటకు అవసరమైన సమాచారాన్ని సేకరించాల్సిందిగా ప్రొ॥ దివాకర్ల వెంకటావధానిని, శ్రీ జువ్వాది గౌతమరావును కమిటీ కోరింది. తెలుగు కళాశాలలో విశ్వనాథ పీఠాలను ఏర్పాటుచేయాల్సిందిగా రాష్ట్రంలో యూనివర్శిటీలనుకమిటీ కోరింది.

"విశ్వనాథ విద్యాపీఠం" ఏర్పాటుచేయుటకు, శిలా విగ్రహాన్ని ఆవిష్కరించుటకు నిర్ణయం జరిగింది.

ప్రముఖ కవులు హాజరైన సమావేశానికి కూడా శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. సమావేశం శ్రీ విశ్వనాథకు శ్రద్ధాంజలి ఘటించింది.

ఈ సమావేశం అంతర్జాతీయ తెలుగు సంస్థ అధ్యక్షులు శ్రీ యం. వి. కృష్ణారావు సమావేశంలో ప్రసంగించారు.

ఫ్రీవర్స్ ఫ్రంట్ సభ్యుల సంతాపం

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ మృతికి ఫ్రీవర్స్ ఫ్రంట్ సభ్యులు సమావేశపై ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

సమావేశానికి శ్రీ బందుర్తి అంజనేయులు అధ్యక్షత వహించారు.

శ్రీ తుంగదుర్తి విశ్వనాథశాస్త్రి, సూర్యాపేట మున్సిపల్‌వైస్ చైర్మన్ డా॥ శర్మ, శ్రీమతి సీతామహాలక్ష్మి, శ్రీ వై. రామకృష్ణారావు, శ్రీ వి. మధుసూదనరావు ప్రసంగించారు.

సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

(వి.వి.)

చేనేత రంగంలో జనతా చీరెలు, ధోవతులు

విజయనగరం, నవంబర్ 5

జనతా చీరెలు, ధోవతులు లాంటి కంట్రోలు వస్త్ర ఉత్పత్తిని చేనేత రంగానికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్రంలో కంట్రోలువస్త్ర ఉత్పత్తిలో 5వేల మగ్గాలుపోర్లాగేట్లు చేయాలనిరాష్ట్రప్రభుత్వం తలపెట్టింది.

ఈ విషయమై రాష్ట్ర చేనేత, జౌళి డైరెక్టర్ ఆదేశాల ననుసరించి గత నెల 20 న యిక్కడ శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలోని చేనేత సహకారసంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది.

ఈ రెండు జిల్లాలలో సహకారరంగంలో 1410 మగ్గాలను చేర్చుకోడానికి 31 సహకార సంఘాలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

తత్ఫలితంగా, నెలకు 9130 జనతా చీరెలు, 6400 లోపటలు ఉత్పత్తి చేయడానికి వీలవుతుంది.

వీటిని తయారు చేసేందుకు అవసరమైన 125 చేర్ల నూలును 31 సహకార సంఘాలకు యివ్వాలని రాష్ట్ర సహకార సంఘం (ఎ. పి. సి. ఒ.) ప్రతిపాదించింది.

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఈ పథకం అమలును చేపట్టారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చేనేత, జౌళి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. రామలింగం మాట్లాడారు.

మెక్‌నమారా పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబరు 4

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద్ ఆహ్వానంపై వారంలో అరు రోజుల పర్యటనకై ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు రాబర్ట్ మెక్‌నమారా యీవారం రానున్నారు.

నవంబరు 6 న సతీసమేతంగా భారతదేశానికి వచ్చి రెండు రోజుల మకాం అనంతరం సహాయకులతో సహా హైదరాబాద్ వెళ్ళి నవంబరు 8 కి ఢిల్లీ వస్తారు.

10 వ తేదీన ప్రధాని శ్రీమతి గాంధీని 11 న రాష్ట్రపతిని మెక్‌నమారా కలుసుకుంటారు.

సుబ్రహ్మణ్యంతో కాక వ్యవసాయ మంత్రి జగ్‌జీవన్‌రామ్, పరిశ్రమల మంత్రి టి ఎ.పాయ్, వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ చట్టోపాధ్యాయలతో ఆయన చర్చలు జరుపుతారు. మర్నాడు భారత వాణిజ్యమండలి బృందం, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కరణ్ సింగ్‌ను కలుసుకుంటారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

ఆర్థిక మంత్రిచే బహూకరణ

హైదరాబాదు, నవంబరు 4

"అత్యవసర పరిస్థితిలో నేను చూసిన ప్రయోజనాలు" అన్న అంశంపై రాష్ట్ర సమాచారశాఖవారు డిగ్రీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి బహుమతులు అందిచేశారు.

జంట నగరాలకు చెందిన విద్యార్థులకు ఈ వ్యాసరచన పోటీలు రవీంద్ర భారతిలో నిర్వహించారు.

గాంధీ మెడికల్ కాలేజివిద్యార్థి శ్రీ ఎ. వి. ఆర్. శేషుబాబు, హోం సైన్స్ కాలేజి విద్యార్థిని కుమారి వి. జె. పద్మిని మొదటి యార్, మహిళల విశ్వవిద్యాలయ కాలేజి విద్యార్థిని కుమారి యోగజోత్స్నలువరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పొందారు.

ముందుగా సమాచార పౌరసంబంధశాఖ డైరెక్టర్ శ్రీమతి రాజ్యం నిస్వా స్వాగతం పలికారు.

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎన్. గోపాల కృష్ణమూర్తి వందనసమర్పణచేశారు.

(వి. వి.)

కొత్తగూడెంలో ట్రాఫిక్ భద్రతా వారోత్సవం

కొత్తగూడెం, నవంబర్ 4

ట్రాఫిక్ నిబంధనలుపాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, అక్టోబర్ 24 నుండి 30 వరకు వారం రోజులపాటు ఖమ్మంజిల్లా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ భద్రతా వారోత్సవాన్ని జరిపారు. పట్టణంలో సుగ్గురు యస్. బి. లు శ్రీయుతులు ఎస్. వెంకటరెడ్డి, రామిరెడ్డి, కేశవ రెడ్డిలు 60 మంది కానిస్టేబుల్స్ మరో నలుగురు మహిళా కానిస్టేబుళ్ళ సహాయంతో అక్టోబర్ 28 వ తేదీన ప్రధాన రోడ్లలో కూడళ్లలో గస్తీలు తిరిగారు.

మద్యం సేవించి వాహనం నడపరాదు, ప్రమాదమైన కూడళ్లలో నెమ్మదిగా వెళ్ళాలి. వాహనం సరిగా చూచుకొని నడుపు, నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ గస్తీలు పాటించారి. ముందు వెళ్ళే వాహనాన్ని అతివేగంతో ఓవర్ టేక్ చేయకూడదు. అని నిబంధనలు పాటించారి. ఈ కార్యక్రమం సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. యల్. నారాయణ అధ్వర్యంలో జరిగింది.

షాంఘై ముఠాపై విచారణ

పెకింగ్, నవంబర్ 5

క్షుద్ర జరిపిన మావో కార్య చియాంగ్ చింగ్ తదితర ముగ్గురు రాడికల్స్‌పై విచారణ జరగగలదని చైనా అధికారులు నేడు వెల్లడించారు.

అనలు గురూ గృహ నిర్బంధంలో ఉన్నట్లు ఫిన్‌లాండ్ ప్రతినిధి వర్గానికి వారు ధృవీకరించారని అధికార వర్గాల కథనం.

విచారణ బహిరంగంగా జరుగుతుందో లేదో వారు తెలపలేదు. బహిరంగ విచారణ అన్నది గత 27 సంవత్సరాలలో కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో లేదు.

"షాంఘై ముఠా" - చియాంగ్ చింగ్ వాంగ్ హంగ్‌వెన్, యావో యాన్ యువాన్ లను పార్టీ నుండి తొలగించిన విషయం విదితమే.

చైనా నేషనల్ పిపుల్స్‌కాంగ్రెస్(పార్లమెంటు) ఉపాధ్యక్షులు టాంగ్‌చెంగ్-లిన్‌ను ఫిన్‌లాండ్ ప్రతినిధివర్గం నిన్న కలుసుకున్నది. రాడికల్స్‌కు సోవియట్‌తో "అక్రమ సంబంధాలు" ఉన్నాయో లేదో వారిపై విచారణ సాగిస్తున్న కమిషన్ దర్యాప్తు చేస్తున్నదన్నారు.

ఈ నలుగురికీ సోవియట్‌తో సంబంధాలు ఉన్నాయో లేదో "తెలియదు" అని టాస్ అన్నారు.

విచారణ కమిషన్ రక్షణ మంత్రి ఏలిన్-ఇంగ్ నాయకత్వంలో ఉంది. అది కారం చేజిక్కించుకోవడానికి రాడికల్స్ పన్నిన జయప్రదమయి ఉంటే వాడు దురహంకార, అగ్రరాజ్య విదేశాంగ విధానాన్ని అమలుచేసేవారని చెప్పారు. చిన్న పెద్ద దేశాల మధ్య సమాన సంబంధాలుండాలన్న చైనా విధానం తుడిచి పెట్టుకుపోయి ఉండేదని చెప్పారు.

దేశంలోని 85 కోట్ల జనాభాలో 99.99 శాతం రాడికల్స్‌కు వ్యతిరేకంగా నిలిచారనీ కేవలం 0.01 శాతం వారిని బలపరిచారనీ చెప్పారు.

ఫిన్‌లాండ్ ప్రతినిధివర్గానికి యుసిమా రాష్ట్ర గవర్నర్ కార్లో పిట్‌సినన్‌స్కీ నాయకత్వం వహించారు.

కార్టర్‌పై ఆసియా దేశాల ఆశలు

లండన్, నవంబరు 5

అమెరికా అధ్యక్షుడిగా జిమ్మీ కార్టర్ ఎన్నికను అత్యధిక ఆసియా దేశాలు హర్షించదగ్గంటే ఆశాభావంతో చూస్తున్నాయని రాయిటర్ వ్యాఖ్య.

తూర్పు ఆసియా విధానాన్ని ముఖ్యంగా దక్షిణకొరియా, చైనాలతో కార్టర్ ఎలా అమలు చేస్తారన్న విషయాన్ని పలువురు తీవ్రంగా పర్యవేక్షిస్తున్నారు.

రొడీషియా సైన్యానికి భారీ నష్టాలు

మొజాంబిక్ సరిహద్దుగస్తీకేంద్రంపై దాడిసందర్భంగా

మాపుటో, నవంబరు 5

మొజాంబిక్‌లోని మాచిపాండ్ సరిహద్దు గస్తీ కేంద్రంపై రొడీషియా సైన్యాలు దాడి చేశాయని మొజాంబిక్ వార్తా సంస్థ తెలియజేసింది. రొడీషియా సైనికులు పిరంగులు, యితర ఆయుధాలను వినియోగించారని తెలిపింది.

రొడీషియా సైనికులను మొజాంబిక్ సైన్యాలు తీవ్రంగా ప్రతిఘటించాయని, పోరాటంలో రొడీషియా సైనికులు అనేక మంది మరణించారని తెలిపింది. మొన్న సాయంత్రం రెండుసార్లు దాడి చేసిన తరువాత తిరిగి నేడు రొడీషియా సైన్యాలు ఈ దాడి జరిపాయి.

న్యాయనిపుణుల సమావేశం

జెనీవా, నవంబరు 5

రొడీషియా సమస్యపై ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న సంప్రదింపులలో పాల్గొంటున్న ఆఫ్రికా, శ్వేతజాతి ప్రతినిధి వర్గాల న్యాయ నిపుణులు నిన్న యిక్కడ సమావేశమయ్యారు.

రొడీషియాలో మెజారిటీ పరిపాలన, చట్టబద్ధమైన స్వాతంత్ర్యానికి సంబంధించి తీసుకోవలసిన చట్టబద్ధమైన, రాజ్యాంగపరమైన అంశాలను చర్చించేందుకు ఈ సమావేశం జరిగింది.

బీరుట్‌లో మళ్ళీ కాల్పులు

బీరుట్, నవంబర్ 5

లెబనాన్‌లో రెండువారాల క్రితం కాల్పుల విరమణ తర్వాత మొన్నరాత్రి మళ్ళీ బీరుట్‌లో భీకరపోరాటం ప్రారంభమైంది.

పశ్చిమాన అతివాదుల ఆధీనంలోని సుందరమయిన నివాస గృహాలపై అర్ధరాత్రినుండి తెల్లవారుఝామున వరకు ప్రతి మూడునిమిషాల కొకసారి కాల్పులు జరుగుతూనే ఉన్నాయి.

సభలు-సమావేశాలు

పశ్చిమగోదావరిజిల్లా విద్యార్థిఫెడరేషన్ కార్యకర్తల సమావేశం యినెల 7వ తేదీ పగలు 12 గంటలకు ఏలూరులోని జిల్లా ఫెడరేషన్ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

నెల్లూరుజిల్లా కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం యినెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు కావలిలో జరుగుతుంది.

* * *

గూడూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ శాఖ కార్యవర్గపు, జిల్లా సమితి సభ్యుల సమావేశం యినెల 9వ తేదీ సాయంత్రం 2 గంటలకు గూడూరులో జరుగుతుంది.

* * *

గుడివాడ డివిజన్ స్వాతంత్ర్య సమర యోధుల సర్వసభ్య సమావేశం ఈ నెల 7 వ తేదీ పగలు 1 గంటకు గుడివాడ అర్యవైశ్య కల్యాణ మండపంలో జరుగుతుంది.

రాజ్యాంగాన్ని యథాతథంగా వుంచాలనడం ప్రమాదం

గుంటూరు సదస్సులో పలువురు వక్తల స్పష్టీకరణ

గుంటూరు, నవంబరు 5

25 సంవత్సరాల క్రితం చేసిన రాజ్యాంగాన్ని యథాతథంగా వుంచాలనడం ప్రమాదకరమనీ, మారుతున్న పరిస్థితులను అనుగుణంగా మార్చుకొనవలసిన అవసరం ఏర్పడిందని అని పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్వర్యాన గుంటూరులో ఈ నెల 3 వ తేదీన జరిగిన సదస్సులో వక్తలు స్పష్టీకరించారు.

బ్రాడీపేట సెంటర్‌లోని ఇస్కాన్ కార్యాలయంపై రాజ్యాంగ సవరణలపై సదస్సు ఏర్పాటు చేశారు.

ప్రముఖ న్యాయవాది, ఇస్కాన్ జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీ గోళ్ళమూడి నారాయణరావు అధ్యక్షత వహించారు.

న్యాయవాది శ్రీ తొన్నంగద్దె జోషి మాట్లాడుతూ దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళటంలో రాజ్యాంగం ఒక మార్గమని మన గమ్యాన్ని గురించి స్వేచ్ఛగా ఆలోచించి రాజ్యాంగాన్ని రాసుకొనలేక పోయామని అన్నారు.

నేడు రాజ్యాంగాన్ని పరిశీలిస్తే జాతీయ ప్రయోజనాలకు పురోగతికి రాజ్యాంగంలో అవరోధాలు ఏర్పడినవని శ్రీ జోషి పేర్కొని, నేడు దేశప్రయోజనాలకుకాపాడుటకు, పేద వర్గాల పురోగతికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్యాంగ సవరణలు చేయదానికి పునఃక్రమించారని తీ చర్యను బలపర్చాలని శ్రీ జోషి అన్నారు.

రిటైర్డు జడ్జి శ్రీ వెంకటేశ్వరరావుమాట్లాడుతూ రాజ్యాంగ సవరణలు చేసే హక్కు పార్లమెంటుకు ఉన్నదని, లేదని రెండు భిన్నాభిప్రాయాలున్నవని పేర్కొని రాజ్యాంగంలో అదేకాక మూత్రాలకు ప్రాథమిక హక్కులకు మధ్య వైవిధ్యం వున్నదని, మానవుడు హక్కులతో జన్మించలేదని, జన్మించి హక్కులుసాధించుకొన్నారని అన్నారు.

ప్రాథమిక హక్కులు కాపాడాలి అనే వాదనలో, రాజ్యాంగాన్ని సవరించరాదనే వాదనను స్వప్రయోజనవాదులు ప్రజలను పెడమార్గం పట్టించేందుకు సృష్టించిన వాదన అని శ్రీ వెంకటేశ్వరర



ఒంగోలులో రాష్ట్ర అవతరణోత్సవాలను ప్రారంభించిన ఆర్థికమంత్రి శ్రీరంగారెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీకె. స్వామినాథన్

రాష్ట్రావతరణోత్సవాలు

(4 వ పేజీ తరువాయి)

తాలూకా లక్ష్మణేశ్వరం గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవం సందర్భంగా గ్రామాధికారి శ్రీ ఎం. నాగభూషణం పతాకావిష్కరణ చేశారు.

గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ లింగం సత్యనారాయణమూర్తి, యు.పి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.ఆర్. కె. శర్మ, ప్రసంగించారు. వి. డి. ఓ. శ్రీ కె సుబ్బారావు వందనసమర్పణగావించారు.

పెద్దాపురంలో

ఆంధ్రరాష్ట్ర అవతరణ వార్షికోత్సవాల సందర్భంగా పెద్దాపురం పంచాయతీ నమితి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మొదటి రోజున సమితి వి. డి. ఓ. శ్రీ కె. రాధాకృష్ణమూర్తి సమితి ఆఫీసుపై జాతీయజండా ఎగురవేశారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతను అగ్రికల్చరల్ డి మా సు స్ట్రే ట ర్ వివరించారు.

పెద్దాపురం మున్సిపల్ ఆఫీసుపై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు, జాతీయజండా ఎగురవేశారు.

సభకు శ్రీ చల్లా రా మా రా వు మాజీ మున్సిపల్ వైస్ ఛాన్సలర్ అ ధ్య క్ష త వహించారు. శ్రీ బచ్చు మో హ న రావు హాజ్లాడారు.

స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎ. సాంబశివరావు స్వాగతం పలికారు.

పెద్దాపురం డిప్యూటీ కలక్టరు, శ్రీ ఎం. శ్రీరామమూర్తి వారి కార్యాలయంలో జండా ఎగురవేసి, రాష్ట్ర అవతరణ ప్రాముఖ్యతను వివరించారు.

సామర్లకోటలో

సామర్లకోట పురపాలక సంఘంవారు ఆంధ్రరాష్ట్ర అవతరణ వార్షికోత్సవాల సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టినారు. ఆ సందర్భంలో గాంధీపార్కులో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పుంతపల్లి నారాయణమూర్తి జండా ఎగురవేసినారు.

శ్రీ నారాయణమూర్తి హాజ్లాడుతూ అభివృద్ధి నిరోధకులు క్షుద్రులను వివరించారు. అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని చెప్పారు. స్పెషల్ ఆఫీసరు శ్రీ సుబ్రమణ్యం స్వాగతం చెప్పారు. సభలో శ్రీ గోలి సత్యనారాయణ, శ్రీ బత్తుల తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల సమితిలో

ఆంధ్రప్రదేశ్ అవతరణ ద్విదశ వార్షికోత్సవం నెల్లిమర్ల సమితిలో వైభవంగా జరుపబడింది. సమితి ఆఫీసులో సమితి మాజీ అధ్యక్షులు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. స్కౌట్సు, మరియు గైడ్సు వారిచే ర్యాలీ జరుపబడింది. సమితి ఆఫీసు మీటింగు హాలులో మీటింగు జరిగింది. సభకు శాసన సభ్యుడు శ్రీ పి. సాంబశివరాజు అధ్యక్షత వహించిరి. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు. శ్రీమతి జి. కమలాదేవి, మాజీ అధ్యక్షుడు డి. ఎస్. వి. వి. రామరాజు, తాలూకా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు శ్రీ దారా బాబూరావు ఆంధ్రప్రదేశ్ అవతరణ నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమములను వివరించి, దేశ ఆర్థిక ప్రగతికి ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమమును బలపరచవలసినదిగా కోరారు. జమరావుపేట గ్రామంలో పంచాయతీ భవనమునకు ప్రారంభోత్సవం చేశారు. నాయంరాలం నెల్లిమర్లలో బహిరంగ సభ జరిగింది. రాత్రి తాలూకా పబ్లిక్ రిలేషన్సు ఆఫీసువారిచే అభివృద్ధి కార్యక్రమాలు సూచించే ఫిల్ము ప్రదర్శన యివ్వబడింది.

తుమ్మపాలలో

ప్రకాశంజిల్లా తుమ్మపాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భంగా పంచాయితీ సమితి కార్యాలయంలో దర్శి శాసనసభ్యులు శ్రీ చిరికం రాజగోపాలరెడ్డి అధ్యక్షతన సభజరిగింది.

తుమ్మపాలసమితి వి.డి.ఓ. శ్రీ ఓ. కోటేశ్వరరావు, ఇన్సి. కోటిరెడ్డి, డాక్టరు భాస్కరరావు ప్రభృతులు ఉపన్యసించారు. దర్శి తాలూకా పౌర సంబంధాధికారి శ్రీ పి. బలరామయ్య వందన సమర్పణ చేశారు.

అద్దంకి తాలూకాలో

రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా అద్దంకి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీ పొట్టపాటి పెద్దహనుమయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల తాలూకాఫీసులో జాతీయ పతాకాలు ఎగురవేశారు.

సర్పంచ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కొత్తపాలెం వి డి.వో. శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ కొత్తపూసు రంగనాయకులు, శ్రీ లోకపాటి కోటేశ్వరరావు, శ్రీ తన్నీరు వెంకటేశ్వర్లు, శ్రీ దేవసహాయం ప్రభృతులు ప్రసంగించారు.

షెడ్యూలు తెగలకు చెందిన 15 మంది తోటపట్టుల వారికి పట్టాలు మంజూరు చేసిన రుణాలను మాజీ సమితి అధ్యక్షులు శ్రీ కామారెడ్డి రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు. శ్రీ పి. హెచ్. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

కొరిశపాడులో

కొరిశపాడులో డాక్టర్ డి. సుబ్రహ్మణ్యం పతాకావిష్కరణ చేశారు. సభకు గ్రామ సర్పంచ్ శ్రీ దండు వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.

పంగుటూరులో గ్రామ సర్పంచ్ శ్రీ ఎ. వెంకటరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా వి. డి. ఓ. శ్రీ వి. వెంకటేశ్వర్లు గ్రామ రహదారికి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభకు శ్రీ వి. చెంబు గరటయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అమరేశ్వరరావు, డి. వెంకటరావు, శ్రీమతి వసంతకుమారి ప్రసంగించారు.

కందుకూరులో

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ప్రకాశంజిల్లా కందుకూరులో జడ్. పి. హైస్కూల్‌లో జరిగిన బహిరంగ సభకు ఆర్. డి. ఓ. శ్రీ పి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

పాఠశాలల ఇన్‌స్పెక్టర్ శ్రీ మదన్ మోహన్, ఉపవిద్యాశాఖ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ బచ్చూరి వెంకట సుబ్బయ్య, శ్రీ భట్టరుశెట్టి కొండయ్య, డాక్టరు కోటిరెడ్డి శ్రీ దివి పిచ్చయ్య చౌదరి, శ్రీ పెకొల్లు యానాదయ్య ప్రభృతులు ప్రసంగించారు.

సాలూరులో

శ్రీ కాకుళం జిల్లా సాలూరులో ఆంధ్రప్రదేశ్ అవతరణ వుత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శ్రీకోలా సన్యాసిరావు పతాకావిష్కరణ చేశారు.

అనంతరం శ్రీ గొల్లి ముత్యాలనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ తిరుమలరెడ్డి తిరుపతి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. పి. రాజు, శ్రీ కోలా సన్యాసిరావులు ప్రసంగించారు.

సాలూరులో గిరిజనాభివృద్ధికై జనవరి నెల్లలను నెలకొల్పాలని ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగుభాష ఉపయోగాన్ని ప్రవేశపెట్టాలని సభ తీర్మానించింది.

గిద్దలూరులో

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గిద్దలూరులో వనమహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టి పట్టణంలో 100 చెట్లు నాటారు.

గిద్దలూరు, కృష్ణంశెట్టిపల్లి, కంచిపల్లి లలో 20 అంశాల కార్యక్రమాలపై ప్రదర్శనలు యివ్వబడ్డాయి. సింబ్రదరావు పి ఉ లా వున్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు శ్రమదానంద్వారా 2 0 మీటర్ల రోడ్డును నిర్మించారు.

ఒంగోలు

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు ప్రకాశం భవన్‌లో పిన్‌కోడ్ పోస్టర్ నర్సీనును ప్రారంభించారు. పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో గతంలోనే ఒక పిన్‌కోడ్ బాక్సును ప్రారంభించారు.

కనిగిరిలో

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాల సందర్భమున కనిగిరి ఇందిరాగాంధి గిరిజన కాలనీలో ముఖ్యమంత్రి వెంగళరావు రోడ్డును ప్రదానము ద్వారా కనిగిరి తహశీల్దారు శ్రీ మునిరత్నం, కనిగిరి వి. డి. ఓ. శ్రీ యం. రామచంద్రరావు, సమితి సిబ్బంది అధికారులు, యస్. యం. కె. హైస్కూల్ హెడ్‌మాస్టర్ శ్రీ ఎ. లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జల్లా వెంకటేశ్వర్లు పురజనులు పాల్గొని నిర్మించిరి. అనంతరం గిరిజన బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమములు జరుపబడ్డాయి.

కావలిలో

నెల్లూరు జిల్లా కావలిలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు అర్. డి. ఓ. శ్రీ సి ప్రకాశరెడ్డి అధ్యక్షత వహించారు.

మునిసిపల్ కమిషనర్ శ్రీ సి. హెచ్. రామచంద్రారెడ్డి, శ్రీ కె. ఎస్. అర్. శర్మ. ఎస్.అర్. జమాస్వామి ప్రభృతులుప్రసంగించారు. టి. పి. అర్. శ్రీ పై. ఎ. రత్నం స్వాగతం చెప్పారు.

అనంతరం కావలి నవజ్యోతి ఆర్కెస్ట్రా సమర్పించిన "లోకకల్యాణం" నాటకం ప్రదర్శించబడింది.

పొదిలిలో

ప్రకాశం జిల్లా పొదిలిలో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు వి. డి. ఓ. శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగాయి.

గోవినేనివారిపాలెంలో ఒక రీడింగ్ రూమును అయన శంకుస్థాపన చేశారు. షెడ్యూలు కులాలకు చెందిన 200 కుటుంబాలకు చెంద ఎకరాల భూమికి సంబంధించిన డి-ఫారం పట్టాలను తహసిల్దార్ శ్రీ టి. మూర్తి పంపిణీ చేశారు. మరో 18 ఇళ్ళ స్థలాల పట్టాలను కూడా పంపిణీ చేశారు.

ఉదయగిరిలో

రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా నెల్లూరుజిల్లా ఉదయగిరి పంచాయతీ సమితి కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీ పి. చెంచు రామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తహసిల్దార్ శ్రీ కె. వెంకటేశ్వరరావు, వి. డి. ఓ. శ్రీ పి. బాలకృష్ణారెడ్డి ప్రసంగించారు.

అనంతరం జూనియర్ కళాశాలలో జరిగిన సభకు ప్రిన్సిపాల్ శ్రీ యు. పి. కృష్ణారావు అధ్యక్షతవహించారు. శ్రీ ఎస్. అర్. అబ్దుల్ ఖాదర్ ప్రసంగించారు.

ఘట్‌కేసర్‌లో

హైదరాబాద్‌జిల్లా ఘట్‌కేసర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హెడ్ మాష్టర్ శ్రీ వి. శ్రీధర్ పతాకావిష్కరణ చేశారు.

శ్రీయుతులు రామమూర్తి, నర్సింగరావు, చౌదరి, సి. సంజీవయ్య, ఉపేంద్ర్, జగన్నాథాచారి, అమ్మన్న ప్రసంగించారు.

కొత్తగూడెంలో

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం పంచాయితీ సమితి కార్యాలయంపై జాతీయ పతాకమును పంచాయితీల విస్తరణాధికారి శ్రీ కె. బాపయ్య ఎగురవేశారు. అనంతరం 20 రోజులు జరుపబడే ఉత్సవాలసందర్భంగా అయన ప్రారంభోత్సవం చేశారు. సమితి వ్యవసాయ విస్తరణాధికారి సమావేశానికి అధ్యక్షత వహించారు.

విద్యా విస్తరణాధికారి శ్రీ రంగారావు, శ్రీ సంజీవ విస్తరణాధికారి శ్రీమతి రాజ్యలక్ష్మి, శ్రీ ప్రసాదు తదితరులు హాజ్లాడారు.

స్థానిక శ్రీ రామచంద్ర ఉన్నత పాఠశాలలో రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. లక్ష్మణరావు అధ్యక్షతవహించారు.

రాజ్యాంగ సవరణపై నెల్లూరులో గోష్ఠి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన

నెల్లూరు, నవంబరు 5

సమాజంలో మారుతున్న సాంఘిక, ఆర్థిక రాజకీయ మార్పులకు అనుగుణంగా రాజ్యాంగానికి సవరణలు చేసే అధికారం పార్లమెంట్‌కు వుండాలనడం సరైనదేనన్న అభిప్రాయాన్ని 44 వ రాజ్యాంగ సవరణ బిల్లుపై నెల్లూరు లయన్స్‌క్లబ్ యిటీవల ఏర్పాటుచేసిన గోష్ఠిలో వాగ్గాన్ని వక్తలలో అత్యధికులు వెలిబుచ్చారు.

గోష్ఠికి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎ. వి. సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

శాసన మండలిసభ్యులు శ్రీ అనం సంజీవ రెడ్డి ప్రసంగిస్తూ ఈ రాజ్యాంగ సవరణలు ప్రస్తుత పరిస్థితుల్లో తక్షణం ఆమోదింపవలసిన అవసరం వుందన్నారు.

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ప్రసంగిస్తూ ప్రపంచంలో ఆర్థిక సాంఘిక మార్పులతో జాతీయ విముక్తి ఉద్యమాలు ఉప్పెనలా పెల్లుబుతున్న ఈ పరిస్థితులో మన రాజ్యాంగం ఉపక్రమణికలో సోషలిజం, సెక్యులరిజంపదాలను చేర్చాలన్న నిర్ణయానికి అత్యంత ప్రాధాన్యత వుందన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నంచేయడానికి అధ్యక్ష తరహా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అనేక శక్తులు జట్లు జట్లుగా చేస్తున్నాయని, రాజ్యాంగానికి సవరణలు చేసే అధికారం ప్రస్తుత పార్లమెంటుకు లేదనడం ఈ జట్లలో భాగమే నన్నారు.

శ్రీ పి. వి. రమణారెడ్డి (అడ్వకేట్) ప్రసంగిస్తూ జాతీయ సాంఘిక-ఆర్థికమార్పులకై కోర్టుకంటే పార్లమెంట్‌కు ఉన్న అధికారం వుండాలన్నారు.

శ్రీ ఎస్. పి. ఆర్. విఠల్‌రావు (అడ్వకేట్) ప్రసంగిస్తూ ట్రిబ్యునల్స్‌పై ప్రభుత్వ అధిపత్యం లేకుండా స్వయం ప్రతిపత్తి కలిగి వుండాలని సూచించారు.

యం. సుందరాచారి (అడ్వకేట్), శ్రీ వి. అనంతరామయ్య (అడ్వకేట్) ప్రసంగిస్తూ రాజ్యాంగ సవరణ బిల్లును ఎన్నికం అనంతరం వచ్చే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

డాక్టర్ పి. మధుసూదనరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. వి. సుబ్బరామయ్య వందన సమర్పణ చేశారు. చర్చల్లో పాల్గొన్నవారికి లయన్స్ క్లబ్ మెమెంటోలు బహూకరించింది. (వి. వి.)

ప్రజల ప్రాథమిక అవసరాలకు శాస్త్ర సాంకేతిక వనరులు

డాక్టర్ భగవంతం ఉద్ఘాటన

బెంగుళూరు, నవంబరు 5

ప్రజల ప్రాథమిక అవసరాలను రీత్యా దురు వర్తమాన దేశాలలోని విధాన కర్తలు శాస్త్ర సాంకేతిక వనరులలో ఎక్కువ భాగాన్ని కేటాయించాలని వర్తమాన దేశాలకా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన కమిటీ అధ్యక్షులు డాక్టరు ఎస్. భగవంతం నిన్న యిక్కడ చెప్పారు.

మూడు రోజుల సింపోజియం, విజ్ఞాన శాస్త్రం మానవాభివృద్ధికై పర్స్పెక్టివ్సు కేంద్రరక్షణ మంత్రిత్వశాఖలో చూజీ సలహాదారు అయిన డాక్టర్ భగవంతం ప్రారంభించారు.

ప్రజలలో ఎక్కువ భాగం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని వారికి మంచినీరు, జీవించడానికి కనీస అహారం, నివశించడానికి యిల్లు, జాతీయేషన్ సౌకర్యాలు లేవని, దేశ శాస్త్ర సాంకేతిక విజ్ఞానాలలో ఎక్కువ భాగాన్ని అత్యంత జాగ్రత్తగా వ్రణాళికాబద్ధంగా వినియోగించకపోయినట్లయితే ఈ సమస్యల పరిష్కారం క్లిష్టతరమవుతుందని ఆయన చెప్పారు.

ఇటువంటి సమస్యలే అనేక వర్తమాన దేశాలలో వున్నాయని ఆయన అన్నారు.

వర్తమాన దేశాలలో పర్జల మధ్య తలసరి ఆదాయం, అక్షరాస్యత, వనరులలో అనేకవ్యత్యాసాలున్నాయని, ఈసమస్యల పరిష్కారానికి ఉమ్మడికృషి, ఉమ్మడిపరిష్కార మార్గం అవసరమని చెప్పారు. ఈ దేశాలలో సాంస్కృతి సాంప్రదాయాలు, రాజకీయ పూర్వాపరాలు, సామాజిక దృక్పథాలవల్ల ఈ అసమానతలు ఏర్పడ్డాయని ఆయన అన్నారు.

దేశ పురోగతికి శాస్త్ర సాంకేతిక విప్లవాలు అత్యంత ముఖ్యమైన సాధనాలు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఏ విధమైన జీవితాన్ని గడుపుతున్నారు. వారి జీవన స్థితిగతులను మెరుగు పరచేందుకు శాస్త్రజ్ఞులు ఏమి చేయగలరు అన్న విషయాన్ని శాస్త్రజ్ఞులకు, సాంకేతిక శాస్త్రవేత్తలకు విస్పష్టంగా తెలియచెప్పాలి అని శ్రీ భగవంతం చెప్పారు.

ఇక్కడ ఇండియన్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతున్న ఈ సింపోజియా దేశం నలుమూలలనుండి 60 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు.

కడప జిల్లా సన్నకారు రైతుల సంఘం ఎన్నిక

కడప, నవంబరు 5

కడపజిల్లా కాంగ్రెస్ అధ్యర్యంలో ఆంధ్రకేసరి సన్నకారు రైతుల సంఘం సమావేశం ఇటీవల జరిగింది.

వ్యవసాయ 20 అంశాల కార్యక్రమంలో సహకరించుటకు నిర్ణయం తీసుకొన్నారు.

జిల్లాలో సన్నకారు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి సలుపుటకు జిల్లాస్థాయి ఉపసంఘాన్ని ఎన్నిక చేశారు.

ఈ సంఘంలో జిల్లా కాంగ్రెస్ హజీ అధ్యక్షులు శ్రీ రాపుల మునిరెడ్డి, శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ వై. భాస్కరరెడ్డి, శ్రీ ఎస్ ఖానింసాహెబ్, శ్రీ బంగోలు కొండయ్య రెవరెండ్ పాకర్ అంగ్లన్, శ్రీ పాలా వెంకట సుబ్బయ్య సభ్యులుగా వున్నారు.

దుర్భిక్ష ప్రాంతాల్లో ఉపాధి కల్పనా పథకాలు : ముఖ్యమంత్రి సూచన

హైదరాబాద్, నవంబరు 5

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలలో ఉపాధి కల్పనకు పునరుద్ధరించే పథకాలను రూపొందించాలని. ప్రాథమిక అధికారులు ఉత్పత్తికి వినియోగపడే పథకాలు పాడి పశువులు, గొర్రెలు అందజేయడం, భూసారపరిరక్షణ (కరకట్టలు చేయడం) మెట్టభూముల వ్యవసాయం, చిన్న, మధ్యతరహా రైతులకు రుణాలు యివ్వడము లాంటి వాటిపై కేంద్రీకరించాలని ముఖ్యమంత్రి శ్రీ బెంగళరావు తమ నివాసంలో మూడో శనివారాయంలో జరిగిన దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి సమన్వయ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

5 వ పర్యాణాళికలో కేటాయించిన రు. 34.40 కోట్లలో 1976-77 ఆర్థిక సంవత్సరం అంతానికి కనీసం రు. 12 కోట్లు ఖర్చు చేయాలని, ఇందుకు సమగ్ర విధానం, కార్యక్రమాలు రూపొందించాల్సి వుందని అన్నారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాల్లో గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి కార్యదర్శితో వాటి పర్యటించాలని కోరారు.

పట్టు పరిశ్రమ విషయం ప్రస్తావించి ఈపథకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని అన్నారు.

పశు సంవర్ధక పథకాల విషయం ప్రస్తావించి మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో గొర్రెల పెంపకాన్ని ప్రోత్సహించాలని, చిత్తూరు జిల్లా, ఇతర ప్రదేశాలలో పాల పరిశ్రమను అభివృద్ధి పరచాలని కోరారు.

మైనర్ ఇరిగేషన్ పథకాలను సమీక్షిస్తూ నల్గొండజిల్లాలోని దేవరకొండ తాలూకాలో నాగార్జున సాగర్ మిగులు నీటిని వినియోగించుకోవడానికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి దాదాపు 15 వేల ఎకరాలను సాగుచేయ వచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ముఖ్యంగా వ్యవసాయ రంగాలలో ఉద్దేశించినవి. అనంతపురం, కడప, కర్నూలు చిత్తూరు, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలోని ఈ ప్రత్యేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. గత సెప్టెంబరు వరకు ఈ జిల్లాలో ఈ కార్యక్రమాలకు రు. 25 లక్షల వ్యయం అయినాయి.

నిన్న జరిగిన సమన్వయ సంఘం సమావేశానికి వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులు, ప్రాజెక్టు అధికారులు వివిధశాఖల ప్రధానాధికారులు హాజరైనారు.

ట్రాక్టర్ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

మాచెర్ల, నవంబర్ 5

మాచెర్ల పి. డబ్ల్యు. కాలనీలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో శ్రీ తురనీరాం అనే 25 సంవత్సరాల యువకుడు అక్టోబర్ 27 న మృతిచెందాడు.

డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మాచెర్ల సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ యం. సాంబశివరావు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

దుర్భిక్ష ప్రాంతాల్లో ఉపాధి కల్పనా పథకాలు : ముఖ్యమంత్రి సూచన

(పై వార్త)

చిత్తూరు, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలోని ఈ ప్రత్యేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. గత సెప్టెంబరు వరకు ఈ జిల్లాలో ఈ కార్యక్రమాలకు రు. 25 లక్షల వ్యయం అయినాయి.

నిన్న జరిగిన సమన్వయ సంఘం సమావేశానికి వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులు, ప్రాజెక్టు అధికారులు వివిధశాఖల ప్రధానాధికారులు హాజరైనారు.

పశువుల దానాల ఎగుమతి నిషేధఆవశ్యకత

శ్రీ సి. కృష్ణారావు ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబర్ 5

వేరుశనగపండి, నూనెతీసిన తౌడు లాంటి పశువుల దానాలను ఎగుమతి చేయడాన్ని నిషేధించాల్సిన అవశ్యకత ఎంతైనా వుందని రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ సి. కృష్ణారావు నొక్కి చెప్పారు.

మహబూబ్‌నగర్‌లో పశువుల మేత పార్కుపై రెండు రోజులపాటు ఏర్పాటుచేసిన శిక్షణకు ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

పశువుల మేత ఉత్పత్తి దాయక అసోసియేషన్, రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ కాలేజీ సంయుక్తంగా దీనిని ఏర్పాటు చేశాయి.

అసోసియేషన్ గౌరవ కార్యదర్శి డాక్టర్ యస్. శతవతి అధ్యక్షత వహించారు.

అంతకుముందు డాక్టర్ సి. వి. రెడ్డి సభికులకు స్వాగతం పలికారు.

డాక్టర్ షేక్ ఇమామ్ వందన సమర్పణ చేశారు.

క్రీడావని

ఓపెన్ ఈవెంటు తొలి రౌండులో భారత్‌కు రెండు విజయాలు

హైదరాబాదు, నవంబరు 4

ఇక్కడ జరుగుతున్న వార్షిక ఆసియా బాడ్మింటన్ కాన్ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్పు పోటీల్లో మొదటి రౌండు ఓపెన్ ఈవెంట్సులో పురుషుల సింగిల్స్‌లో భారత క్రీడాకెరటం శ్రీ డి. అహూజా కొరియాకు చెందిన లీ ఒకే యున్‌పై గెలుపొందారు.

అలాగే చైనాకు చెందిన లుయాన్‌చిన్ శ్రీలంక అభ్యర్థి అరియానంద పైన, థాయిలాండ్‌కు చెందిన సురపాన్ సుహరిత్ దామ్‌రాంగ్, సింగపూర్ అభ్యర్థి మహమ్మద్ బేకర్‌పైన విజయం సాధించారు.

బర్మా అభ్యర్థి కోయింట్ నేపాల్ అభ్యర్థి కె.బి. ఏంగను ఓడించారు.

హాంకాంగ్ అభ్యర్థి యంగ్ మిబూలి యాంగ్ పాకిస్తాన్ అభ్యర్థి షెహనన్, జపాన్ అభ్యర్థి మికియొఒకాకి, పాక్ అభ్యర్థి వారి ఖదరూక్‌పై గెలుపొందారు.

శ్రీ పి. చెంగప్ప (భారత్) ఉదన్ లంగ్ పెదారపోర్న్‌పై అర్. బి. బిస్తా (నేపాల్) బి. గుణవర్ధన్ (శ్రీలంక), కేమ్సు సెల్వరాజ్ (మలేషియా) ఇక్బాల్ జావిద్ (పాక్) లిమ్‌చెంగహ (మలేషియా), నయిద్ సయ్యా (ఇరాన్)లపై గెలుపొందారు.

జూనియర్ బాలికల పోటీలో రీటా అధికారి (నేపాల్), ఇరాన్ (ఇండోనేషియా), హోసిన్ సీరియన్, ఎం. కేల్కర్ (భారత్) పైన అగుసినా (ఇండోనేషియా) పి. కోహ్లి (భారత్) లపైన గెలుపొందారు.

ఎయిర్‌ఫోర్సు జట్టుపై దక్షిణమండలం గెలుపు

న్యూఢిల్లీ, నవంబర్ 4

ఢిల్లీలో దక్షిణ మండలం జట్టుకు ఇండియన్ ఎయిర్‌ఫోర్సు జట్టుకు మధ్య జరిగిన ఇంటర్ సర్వీసెస్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో ఎయిర్‌ఫోర్సు జట్టును 6 వికెట్ల అధిక్యతతో ఓడించింది.

ఫుట్‌బాల్ పోటీల్లో దక్షిణ రైల్వేజట్టు గెలుపు

ధన్‌బాద్, నవంబర్ 4

ఇక్కడ జరుగుతున్న ఇంటర్ రైల్వే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మొదటి రౌండు మ్యాచ్‌లో దక్షిణ మండలం రైల్వే జట్టు పశ్చిమ రైల్వే జట్టును 2.1 స్కోరుతో ఓడించింది.

పూనా, నవంబరు 4

ఇక్కడ క్రీడల శిక్షణా స్టేడియంలో జరుగుతున్న 30 వ సీనియర్ మహిళల నేషనల్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో హిమాచల ప్రదేశ్ జట్టును మహారాష్ట్రజట్టు ఓడించింది.

రేడియో

ఆదివారం నవంబరు 7

శక 1898 కార్తీక 16

హైదరాబాదు-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 సుభాషితాలు, 6.45 పాలం పనులు; 6.55 వ్యాఖ్య, 7.15 జానపదగేయాలు, 7.30 స్తుతిమాల, 7.45 చిత్రసీమ దృశ్యం, దాండవాలు, రైతు కుటుంబం, బంగారు గాజులు, మా నాన్న నిర్దోషి, 8.25 కాంతికిరణాలు, 8.30 ఎం. యస్. బాలసుబ్రహ్మణ్యశర్మ: గానం, మూర్తి కేశవరావు: వయొలిన్, మదురై టి. శ్రీనివాసన్ మృదంగం, 9.30 సగరవాణి, 9.45 ఈ జీవనపుపాట, 9.50 చిత్రసీమ మాయా మచ్చీంద్ర, కర్ణ, సీతారామ కల్యాణం, 10.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రసారము II

12.05 మూర్తి ఇందిర: గానం, 12.40 కార్మికుల కార్యక్రమం, 1.00 చిత్రసీమ ముత్యాలముగ్గు, ధాన్యాదిల్లు, రామయ తండ్రి, అదృష్టవంతులు, దసరాబుల్లోడు, అమాయకురాలు, 1.30 రంగవల్లి నా జీవితంలో రెండు క్షణాలు. సంగీతం, కవిత, 2.10 బాలసోదరం బుద్ధుని జాతకకథ, నాటిక, 3.00 ఈ కాలపుపిల్లలు సంక్షిప్త శబ్దచిత్రం 4.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 లలిత సంగీతం బాలమురళీకృష్ణ, 5.45 మూర్తి ఇందిర: గానం, 6.35 గ్రామసీమలు పి. నాగయ్య బృందంచే బుర్రకథ, 7.15 ఇల్లు-వాకిలి కర్షక సదస్సు-జాతీ నిర్వహణ: కె, వి యస్. రావు, 7.45 ఈనాటి విషయం, 8.00 మీడు కోరిన పాటలు, 8.30 సంగీతం, 9.30 కీలక వధ. డి. జ్యోతిర్మయాంబ భాగవతారిణిచే హరికథ 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తిగీతం: 6.15 భక్తిరంజని: 6.50 పొలం పనులు, 7.15 జానపద గేయాలు. 7.45 ఒక్కొక్కమెట్టు కంచే చేసుపేస్తే-నాటిక రచన: సంధూరి సుబ్బారావు, 8.30 బొమ్మరిల్లు తెలుగు తెలుసుకోండి, డి. చిన్నికృష్ణశర్మ పద్యం చదవటం ఎలా: పువ్వాడ శేషగిరిరావు వ్యాసంగం, 9.10 రాజేశ్వరీ పద్

పెక్కు కేంద్రాల్లో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు : ఏలూరు, తణుకు పట్టణాలలో గొప్ప ప్రజా ప్రదర్శనలు

ఏలూరు, నవంబరు 1

పశ్చిమ గోదావరి జిల్లా విద్యార్థి ఫెడరేషన్, యువజన సమాఖ్యల పిలుపు నందుకుని ఏలూరు పట్టణ విద్యార్థి, యువజన సమాఖ్యలు పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ అవతరణదినోత్సవాలను నిర్వహించారు.

నవంబరు 1 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు వై. యం. హెచ్. ఎ. హాలు నుండి సుమారు 800 మంది విద్యార్థి, యువజనులు ఆంధ్రప్రదేశ్ సమైక్యత పరిఢవిల్లాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, రాష్ట్రాన్ని పారిశ్రామికవంతం చేయాలని, నినాదాలిస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రదర్శన జరిపారు.

తాలూకా పట్టణ విద్యార్థి యువజనసంఘాల శ్రీయుతులు యం. ఎ. సుబ్బారావు, బళ్ళ కనకదుర్గారావు. టి. వెంకటేశ్వరరావు కనకం రామ్మోహన్‌రావు, యస్. గిరిధర్ కుమార్‌లు నాయకత్వం వహించారు.

అనంతరం వై. యం. హెచ్. ఎ. హాలులో జరిగిన బహిరంగసభకు పట్టణంలోని విద్యార్థులు యువకులు దాదాపు 1500 మంది హాజరయ్యారు.

ఈ ఉత్సవాల సన్నాహక సంఘ అధ్యక్షులు శ్రీ హరగోపాల్‌లునాని సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి. స్టాలిన్‌బాబు ప్రసంగిస్తూ అనేక పోరాటాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందనీ, యీ రాష్ట్రాన్ని ముక్కచెక్కలు చెయ్యాలని ఛాందసవాదులు వర్గాలు కుట్రపన్నుతున్నాయనీ దాని వ్యతిరేకంగా రెండు చోట్లనూ పుట్టుకలు జరిగి ఆ కాలంలో మన రాష్ట్ర పురోభివృద్ధి స్తంభించిందనీ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, రాష్ట్ర పారిశ్రామికీకరణకూ, సమతూక అభివృద్ధికి యువతరం సమైక్యంగా పోరాడాలని రాష్ట్ర సమైక్యతను కంటిపాపలా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. జనార్దనరావు ప్రసంగిస్తూ యువతుల్లో వున్న పుత్సాహాన్ని సక్రమ పద్ధతిలో నడిపినట్లయితే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ పుడక అప్పలస్వామి ప్రసంగిస్తూ కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు సమైక్యతావాదుల కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ సమైక్యత నిలబెట్టుకోగల్గామని, యీ రాష్ట్ర పురోభివృద్ధికి అంతా కలసి కృషి చెయ్యాలని అన్నాడు.

జిల్లా ఇన్కమ్ అధ్యక్షులు శ్రీ డా॥ వి. పరాత్పరరావు కార్యదర్శి శ్రీ పి. హెచ్. వి. సోమయాజులు, జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా అక్టోబరు 30, 31 తేదీలలో నిర్వహించిన బాడ్ మింటన్ రింగ్ టెన్నిస్, స్లో సైకిల్‌రేస్, వ్యాసరచన, ఉపన్యాసంపాటల పోటీలలో దాదాపు 200 మంది పాల్గొన్నారు. వీటిలో గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. జనార్దనరావు బహుమతి ప్రదానంచేశారు.

ఈ ఆటలు నిర్వహించిన వారిని శ్రీ ఆర్ టి. నాయుడు సన్మానించారు.

పట్టణ ప్రజానాట్యమండలివారు ప్రేక్షకులను ఉత్సాహపరిచే పాటలు పాడారు. పదానంతరం వంగాయగూడెం ఆంధ్ర ఎలిమెంటరీ స్కూలు పిల్లలు "జనగ్రేణి కదిరిందిరా" నృత్యరూపకం ప్రదర్శించి ప్రేక్షకుల్ని ముగ్ధుల్ని చేశారు. శ్రీ ఎ. భాస్కరరావు, శ్రీ కాళ్ళ సత్యనారాయణ వీటికి నేతృత్వం వహించారు.

తర్వాత కొన్ని సోవియట్ ఫిల్ములు ప్రదర్శింపబడ్డాయి.

సి. వి. రెడ్డి హైస్కూలులో

విజయవాడ సి. వి. రెడ్డి మునిసిపల్ హైస్కూలులో ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. పాఠశాలావరణలో బాలబాలికలు ఉత్సాహంతో పాల్గొన్నారు. పతాకావిష్కరణానంతరం అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత ఇప్పటివరకు రాష్ట్రంలో సాధించిన ప్రగతిని సమీక్షిస్తూ ఆంధ్ర భాషా సంస్కృతుల వైశిష్ట్యాన్ని ఉగ్గడించారు. ప్రపంచ తెలుగు మహాసభల ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రీ యస్. వి. నారాయణరావు, శ్రీ యస్. వెంకటరెడ్డి, శ్రీ పి. బున్నయ్య, శ్రీ వై. వేమయ్య, శ్రీ ఎమ్. సుబ్బారావు, శ్రీ టి. హనుమంతరావు ప్రభృతులు ఆంధ్రచరిత్ర సంస్కృతుల ప్రాధాన్యాన్ని వివరించారు.

బాలబాలికలు ఆంధ్రమాతపై భక్తిగీతాలు పాడారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టబడినవి.

మొవ్వ సమితిలో

కృష్ణాజిల్లా మొవ్వసమితిలోని శ్రీకాటూరు గ్రామంలో రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలను ప్రారంభించారు.

ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు సంస్కృతీ చరిత్రను కళలను, కవులను వున్న ప్రోత్సాహాన్ని వివరించారు.

ఈనెల 2వతేదీన శ్రీకాకుళం, కూచిపూడి మొవ్వ, క్రోసూరు, కాజ, లంకపల్లి, పెద కళ్ళేపల్లి గ్రామాలలో జరిగిన సభల్లో మంత్రి మాట్లాడారు.

సభలకు శాసనసభ్యులు శ్రీ కె. సోమేశ్వరరావు అధ్యక్షతవహించారు. శ్రీయుతులు మల్లిఖార్జునరావు, కె. కె. పెరుమాళ్ళు, ఎ. సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

ఈ గ్రామాలలో పర్యటన సందర్భంగా 37 మంది హరిజనులు 146 ఇళ్ళస్థలాలు పట్టాలు, రు. 50 చేరు జీతాలు మంత్రి పంచిపెట్టారు.

డి. ఇ. ఓ. శ్రీ డి. వి. వెంకటసుబ్బన్న, ఆర్.డి.ఓ. శ్రీ వై. భద్రవరరావు డి.సి. ఆర్.ఓ. శ్రీ జె. ఎ. ఆర్. అవధాని, టి.సి. ఆర్.ఓ. శ్రీ ఆర్థర్ పాల్, డివిజనల్ పంచాయితీ అధికారి శ్రీ జహీరుద్దీన్, తహశీల్దారు శ్రీ ఎ. జగన్నాథశాస్త్రి ఇతర అధికారులు, అనధికారులు మంత్రిలో పాల్గొన్నారు.

బి. డి. వో. శ్రీ బి. వి. కృష్ణారావు స్వాగతం పలికారు.

గంపలగూడెంలో

కృష్ణాజిల్లా గంపలగూడెం గ్రామ పంచాయితీ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణ వినోత్సవం జరుపబడినది. గ్రామ పంచాయితీ కార్యాలయంవద్ద సర్పంచ్ శ్రీ గొల్లమిలి రాఘవయ్య జాతీయజెండా ఎగురవేశారు. తూర్పు హరిజనవాడలో కమ్యూనిటీ రేడియో కేంద్రంవద్ద మెంబరు శ్రీ కోటనరసింహం జాతీయజెండా యెగురవేశారు. పశ్చిమ హరిజనవాడలో కమ్యూనిటీ రేడియో కేంద్రంవద్ద మెంబరు శ్రీ మాగంటి గోవయ్య జాతీయజెండా ఎగురవేశారు.

కైకలూరు తాలూకాలో

కైకలూరు తాలూకాలో ఆంధ్ర రాష్ట్ర అవతరణోత్సవాలు అత్యంత కన్నుల పండుగగా జరిగాయి.

స్థానిక తాలూకాఆఫీసువద్ద జరిగిన సభలో డిప్యూటీ తహశీల్దారు శ్రీ కె. వెంకటరత్నం పతాకాన్ని ఎగురవేశారు.

కైకలూరు సమితి ఆఫీసువద్ద బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ ఎ. వి. యస్. యస్. యస్. యస్. మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిఫ్ మెజిస్ట్రేటు శ్రీ వి. సత్యనారాయణమూర్తి, డిప్యూటీ తహశీల్దారు శ్రీ కె. పాపారావు, తాలూకా వి. ఆర్. ఒ. శ్రీ యస్. సత్యనియెల్ మాట్లాడారు. తదుపరి దాండాలకలతో ఊరేగింపు జరిగింది.

సాయంత్రం తాలూకాఆఫీసులో సమాచార శాఖవారిచే పిల్మ్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

మండవల్లిలో పంచాయితీ సమితి స్థానిక పంచాయితీ ఆఫీసుల వద్ద జరిగిన సభలో మండవల్లి సమితి మాజీ అధ్యక్షులు శ్రీ బొప్పన జోగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండవల్లి సమితి బి.డి.ఒ శ్రీ యస్. సిహెచ్. వెంకన్న అధ్యక్షత వహించారు. స్థానిక సమితి ప్రాథమిక పాఠశాలలు హెడ్మాస్టరు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు యస్. సర్వింహమూర్తి, యస్. సిహెచ్. వెంకన్న (మండవల్లి సమితి బి.డి.ఒ) శ్రీ నల్లా సత్యనారాయణ (యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు) పి. దేవదానం (స్కూల్ డిప్యూటీ ఇన్స్పెక్టర్) రాష్ట్ర అభివృద్ధి పథకాలను వివరించారు.

శీతవల్లిలో జరిగిన సమావేశంలో కాజ సర్పంచ్ చిత్తరంజన్‌దాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆత్రి తాలూకా సమాచారశాఖ ఆధ్వర్యంలో "అల్లూరి సీతారామరాజు" జుర్రకథ చెన్నూరు ప్రధాని 20 అంశాల కార్యక్రమము ప్రచారము చేసారు. పంచాయితీ విస్తరణ అధికారులు కె. పిచ్చయ్య, బి. వి. మిత్రకుమార్ మరియు పి. డి. లాన్సన్ వందన సమర్పణ చేశారు.

గుడివాడలో

గత 20 సంవత్సరాలలో సాధించినదాని కంటే గత రెండు సంవత్సరాలలో సాధించిన ప్రగతి గణనీయమైనదని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఇళ్ళపట్టా రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ అవతరణ 29 వ వార్షికోత్సవాలను ప్రారంభిస్తూ అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఎం.ఎల్.ఎ. శ్రీ కటారి సత్యనారాయణరావు ప్రసంగిస్తూ ఉత్సవాల ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రభుత్వం అమలుపరిచే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం వుండాలన్నారు.

పట్టణ కాంగ్రెస్ సంఘ అధ్యక్షులు శ్రీ యం. ఎ. ఎస్. బ్రహ్మానందం మాట్లాడుతూ భావసమైక్యతను వివరించారు.

శ్రీయుతులు పల్లభనేని రామబ్రహ్మం, సీతారామలక్ష్మయ్య: టి. యస్. పాంచజన్యం: కోగంటి రాజ బాపయ్య: ఘంటా కృష్ణమూర్తి: జి. యస్. ఆర్. అంజనేయులు ప్రభృతులు ప్రసంగించారు.

తొలుత శ్రీ కటారి సత్యనారాయణరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

స్థానిక మహిళామండలి వారు ఈ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన 'రాంటీన్'ను శ్రీ కటారి ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. డి. ఓ. శ్రీ వి. యస్. శంకర నారాయణ పంపిన సమర్పణచేస్తూ, 19 వ తేదీ వరకు జరిపే కార్యక్రమాలను వివరించారు.

కుటుంబనియంత్రణ పారిశ్రామిక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

మధ్యాహ్నం ఎ. యస్. పి. శ్రీరామమూర్తి యాదవ్ ఆటల పోటీల కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ కమీషనరు శ్రీ వి. యస్. రాజశేఖరన్ స్వాగతం చెప్పారు.

తహశీల్దారు శ్రీ యస్. వెంకటేశన్ ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు.

రాజమండ్రిలో

రాజమండ్రి పురపాలక సంఘం ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు జిల్లాకలెక్టర్ శ్రీ ఆర్. వి. అగర్వాల్ ఆధ్వర్యంలో ప్రారంభమైనాయి.

సాయంత్రం పి. బ్రహ్మయ్య ప్రధానంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చల్లా అప్పారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సబ్ కలెక్టర్ శ్రీ అగర్‌వాల్ సభను ప్రారంభిస్తూ ఆంధ్రుల ఔన్నత్యాన్ని కొనియాడారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులు శ్రీమతి కాళీపట్ల రమణమ్మను నూతన పట్టణంలో మునిసిపల్ కమీషనర్ శ్రీ ఎ. సుబ్బారావు సత్కరించారు.

శ్రీయుతులు పేదూరి సత్యనారాయణ, బాలరాజ మహర్షి ప్రభృతులు మాట్లాడారు.

టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ జి. బసవేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

అనంతరం శ్రీ పాదజోహార్‌మిత్ర బృందం వారిచే లలిత సంగీత కచేరి జరిగింది.

ఉదయం మునిసిపాలిటీ ఆధ్వర్యాన పురోగింపుగా వచ్చి ఆంధ్రకేసరి ప్రకాశం, అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్ళర్పించడం జరిగింది. శ్రీ వి. సుబ్బారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ క్రొవ్విడి లింగరాజు, శ్రీ చల్లా అప్పారావు శ్రీ ముదిగంటి సత్యనారాయణ మాట్లాడారు.

ప్రభుత్వ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ అవతరణ ఉత్సవాలు ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్. ఆర్. శర్మ అధ్యక్షతన జరిగాయి.

శ్రీ శ్రీదాస్య అప్పలాచార్యులు, శ్రీ ఎ. వి. కోటిరెడ్డి, డా॥ రత్నమహార్, యం. హనుమంతరావు, గాదేపల్లి కుప్పుస్వామిరావు, విద్యార్థులు శ్రీ తిరుమలమూర్తి, శ్రీ చిట్టిబాబు మాట్లాడారు.

అనంతరం లలిత సంగీత కచేరి జరిగింది.

భీమవరంలో

భీమవరంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంలో యువజన సమాఖ్య జండాలు ఎగురవేశారు. తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ యస్. వి. రాఘవులు జండాను ప్రతిష్ఠించారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దోడపాటి వెంకటరెడ్డి నాయుడు సహాయ కార్యదర్శి శ్రీ వీరవల్లి సత్యనారాయణ ఆంధ్రుల పోరాట చరిత్ర గూర్చి 20 సంవత్సరాల కాలంలో కమ్యూనిస్టుపార్టీ సాగించిన పోరాట చరిత్రలు గూర్చి వివరించారు. అనంతరం తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ సోము లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు మాట్లాడినారు. వీరవాసరంలో యువజన సమాఖ్య పాలకోడేరు, చెన్నరంగనిపాలెంలోను యువజన సమాఖ్య జండాలు ప్రతిష్ఠించారు.

పాలకోడేరులో శ్రీకొత్తపల్లి సూర్యరాజు (దత్తుడు) జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తణుకులో ప్రజా ప్రదర్శన

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం, అక్టోబరు విప్లవ దినోత్సవాలను పురస్కరించుకొని, తణుకులో తాలూకా కమ్యూనిస్టు సమితి, యువజన, విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యాన ఈనెల 1న 4 వేల మందితో గొప్ప ప్రజా ప్రదర్శన జరిగింది.

ప్రదర్శన అగ్రభాగాన బ్యాండు మేళం తర్వాత మహిళా సమాఖ్య, అనంతరం యువజన, విద్యార్థి సమాఖ్యలు, వ్యవసాయ కార్మిక సంఘం, యితర కార్మిక సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు నడిచారు.

ప్రదర్శనలో పెరవలి రోలింగ్ మిల్ కార్మికులు ట్రాక్టరు పైన పూరి గుడిసెలు నిర్మించి, ఇళ్ళస్థలాలు పట్టా లివ్వాలనే నినాదాలతో రూపకల్పన చేసిన ప్రదర్శన, జుర్రకథ దళం, పంచాయితీ కార్మికులచే 'బుర్రీ కొడవలి' నృత్యం, ప్రజల నెంతో ఆకట్టుకున్నాయి. ఒంటెద్దు బళ్ళు, రిక్షాలు, సైకిళ్ళు అరుణ పతాకాలు అలంకరించుకొని ప్రదర్శనలో పాల్గొన్నాయి.

ఈశ్వర విలాస్ సెంటర్‌లో అరుణ తోరణాలు అలంకరణలమధ్య రాకెటు ఆకారంలో తయారు చేయబడిన కమ్యూనిస్టు పార్టీ, యువజన సమాఖ్య పతాకాలను ఎగురవేశారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పుట్టా వెంకటస్వామి, సిహెచ్. చంద్రరావు, డా॥ సింపర శేషగిరిరావు, భూరాక పాత్రుడు, సాసరి సూర్యారావు, ప్రభాకరం, యువజన, విద్యార్థి నాయకులు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

సాయంత్రం 6 గంటలకు పరిషత్ హైస్కూలులో శ్రీ పుట్టా వెంకటస్వామి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగింది.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రాంసరిసింహారావు ఆంధ్రప్రదేశ్ అవతరణ పూర్వాపరాలను, అభివృద్ధి నిరోధక, విచ్ఛిన్నకర శక్తులు సాగించిన కుట్రలను సమర్థ్యం చేయడంలో విద్యార్థి యువజన సమాఖ్యలు వహించిన చారిత్రక, శాస్త్రీయ విద్యా విధానం కోసం, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, నిరుద్యోగ సమస్య నివారణకోసం సాగిస్తున్న కార్యక్రమాన్ని వివరించి, అభ్యుదయ కాముక శక్తులు, వ్యక్తులంతా ఏకం కావాలన్నారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కోండ్రు సుబ్బారావు ఇరవై అంశముల కార్యక్రమం మౌలిక స్వరూపాన్ని, దాని అమలుకై ప్రజాసేనకాన్ని వివరించారు. సభకు అధ్యక్షత యువజన, విద్యార్థి సమాఖ్యల నాయకులు వహించారు. మహిళా సంఘాలన్నీ సందర్భంగా యినెల 1 న కనిగిరి పంచాయతి సమితి కార్యాలయంవద్ద మాజీ సమితి ప్రెసిడెంటు శ్రీ గొళ్ళ తిరుపతి నాయుడు తాలూకా ఆఫీసువద్ద తహశీల్దార్ శ్రీ పి. మునిరత్నం జాతీయ పతాకావిష్కరణ చేశారు. తదుపరి కనిగిరి తాలూకా కార్యాలయమునుండి పంచాయతి ఆఫీసువద్దకు బయలుదేరిన బ్రహ్మాండమైన తిరంగాయాత్రలో సుమారు 3,000 మంది విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, అధికారులు, అనధికారులు, పురజనులు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటలకు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో జరిగిన బహిరంగసభకు శాసనసభ్యులు శ్రీ మూపాపారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పాపారెడ్డి అధ్యక్షోపన్యాసంలో తెలుగు జాతి అంతా ఏకత్రాటిపై నిలబడి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ కోటపాటి గురుస్వామిరెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల చిరకాలవాంఛ అయిన విశాలాంధ్ర అనేక పోరాటాలు, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిందని వివరించారు.

అలాంటి రాష్ట్ర విచ్ఛిత్తికై జరిగిన వేర్పాటు ఉద్యమానికు తట్టుకొని నిలబడిన తెలుగుజాతి రాష్ట్ర దేశ సమగ్రతా సమైక్యతకు సమైక్యంగా కృషిచేయాలన్నారు.

తర్వాత శ్రీయుతులు పర్నా వెంకయ్య నాయుడు, గోళ్ళ తిరుపతి నాయుడు, కె. వెంకటరెడ్డి, ఎం. త్రివిక్రమరావు, జి. వి. ఎస్. శాస్త్రి, పి. లక్ష్మయ్య, బి. సి. పుల్లయ్య, గురుబ్రహ్మం తదితరులు మాట్లాడారు.

బి. డి. ఓ. శ్రీ ఎం. రామచంద్రరావు వందన సమర్పణచేశారు.

లక్ష్మణేశ్వరంలో

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం

[మిగతా 3వ పేజీలో]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ
సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయము-ఇరిగేషన్ సర్కిల్. గుంటూరు.

టెండరు నోటీసు

NO. SE/DB/D6/10/76.77/2244M Dt 30/10/76.

1. ఈ దిగువ నుదహరించిన పనికి అంచనాలు పారములలో సీల్డు టెండర్లు రిజిష్టర్డు సివిల్ కంట్రాక్టర్ల నుండి పేరొందిన పరములు నుండి దిగువ నంతకందారునే 16-11-76 సాయంత్రము 3-00 గంటల వరకు తీసుకొని అదే రోజు సాయంత్రము 4-00 గంటలకు గుంటూరు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తెరవబడును.

క్రమ సంఖ్య	పని పేరు	కాంట్రాక్టు పద్ధతి	అంచనా విలువ	ఇయర్నెస్ డిపాజిట్	పని పూర్తి చేయవలసిన గడువు	అమ్మకం నమూనాలు కొండవీడు ఇరిగేషన్ సబ్‌డివిజన్
1.	ప్రకాశంజిల్లా కనిగిరి తాలూకా, కంభంవారి పల్లి దగ్గరవున్న వెదుళ్ళ వాగుమీద తటాకము నిర్మించుట.	III క్లాసు మరియు అ పైన	1510/-	1010/-	6 నెలలు	52-18

2. టెండరు డాక్యుమెంట్లకొరకు దరఖాస్తులు ఈ కార్యాలయములో ది. 8-11-76 వరకు ఆఫీసు పనిచేయు సమయములో ఉదయము 10-30 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు తీసుకొనబడును. సదరు తేదీ తర్వాత చేరు దరఖాస్తులు అంగీకరింపబడవు. దరఖాస్తు దారులు సదరు దరఖాస్తునకు వాడ రిజిష్టరు కంట్రాక్టరు అయిన విషయము తెలుసుకొను నకలు జతపరచవలెను. లేదా టెండరు షెడ్యూలు తీసుకొను లోపల ఇవ్వవలెను. లేని ఎడల టెండరు షెడ్యూల్సు ఇవ్వబడవు. సరి అయిన తలాన లేకుండా ఇచ్చు దరఖాస్తులు అంగీకరింపబడవు.

3. టెండరు షెడ్యూల్సు సూపరింటెండింగు ఇంజనీరు గుంటూరువారి కార్యాలయము నందు 10-10-76 నుండి 12-11-76 వరకు ఆఫీసు పని చేయు దినములలో ఉదయము 10-30 నుండి సాయంత్రము 5 గంటల వరకు అమ్మబడును.

4. టెండరు షెడ్యూలు ఖరీదు 882 క్యాష్ రిమిటెన్సు పి. డబ్ల్యు. డి. రిమిటెన్స్ III అండర్ రిమిటెన్సెస్ ఊ డి క్రెడిట్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజను ఒంగోలు వారి పేర సబ్ ట్రెజరీలో చెల్లించి పదరు తలానను టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను దరఖాస్తునకు జతపరచవలెను. టెండరు షెడ్యూలు స్వయముగా గాని అధికారము పొందిన ఏజంట్ల ద్వారాగాని పొంద వచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు షెడ్యూల్సు పోస్టు ద్వారా పంపబడవు.

5. ఎట్టి కారణము తెలుపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లనైనను ఏ దశయందైన నిరాకరించుటకు గుంటూరు ఇరిగేషన్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువార్కి సంపూర్ణాధికారము కలదు.

6. ఇతర వివరములకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము నందు ఆఫీసు దినములలో తెలుసుకొనవచ్చును.

(సం) ఎ. కె. రాజు
సూపరింటెండింగు ఇంజనీరు,
ఇరిగేషన్ సర్కిలు, గుంటూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నీటి పారుదల విద్యుత్ శాఖ, ఇరిగేషన్ సర్కిల్,
నెల్లూరు - 3

ఓపెన్ టెండరు నోటీసు నెం. క్యాంపు నెం. 1
తేది. 5-10-1976 కు

సవరణ

Name of Work : The Work consists of providing positive cut.off for the earth and rock fill dam across river Pennar at Somasila. The cut off shall be.

i) either grouted cut.off with 5 rows of bore holes grouted with suitable grouting material spaced at 2 metres staggered length.wise and 2 metres across.

OR

ii) a) two diaphragm walls 600 m. m. thick with plastic concrete (clay, cement sodium, silicate, aggregate etc.,) spaced at a distance of 2 metres and to be keyed into the bed rock,

b) Grouting in between space of 2 metres of diaphragms if found necessary.

పై పనికి నిలుపుదల చేయబడ్డ ఈ క్రింది పరములు సవరింపబడినవి.

1.	టెండరు తేది	22-11-1976 సాయంత్రము 3 గంటలవరకు
2.	పరములు తీసుకొనుటకు అమ్మే తేది	15-11-1976 సాయంత్రము 5 గంటలవరకు
3.	టెండరు షెడ్యూల్సు అమ్మబడు కాలము	15-11-1976 నుండి 18-11-1976 వరకు కార్యాలయము పనిచేయు వేళలో

(సం.) కె. వి. రామమోహన్
సూపరింటెండింగ్ ఇంజనీరు,
బి అండ్ పి. డి.,
నెల్లూరు సర్కిలు, నెల్లూరు-3.

DIPR 1783/76.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సమితి తరపున ప్రచురణ అండ్ ఎడిటర్ : టి. [illegible], ఎడిటర్. వి. రాఘవాచారి, ముద్రణ : విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ 520004, R. No. 1138/57